Follow: @ANNTELUGU
25-10-2025
# మహా పత్రిక
ANN తెలుగు
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 319 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఢిల్లీకి సీఎం రేవంత్
### నేడు డీసీసీ నియామకాలపై కీలక సమావేశం

హైదరాబాద్, మహా : ఏఐసీసీ డీసీసీ నియామకాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. గుజరాత్ నుండి ప్రారంభమైన ప్రక్రియ.. ఇప్పటికే దాదాపు పదిరాష్ట్రాల్లో పూర్తయింది. ఇపుడు తెలంగాణ తో పాటు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపికను కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణకు 22 మంది అబ్జర్వర్లను కూడా నియమించింది. సీనియర్ నాయకులకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కు ఈ బాధ్యతలను కట్టబెట్టారు. ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిర్ణయాలు తీసుకునేందుకు ఏఐసీసీలో సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జిలుగా నియమించింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ కి వెళ్లనున్నారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరగబోయే సమావేశంలో రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షుల నియామకంపై ప్రధానంగా చర్చించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ భేటీలో సీఎం రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొంటారు. ఈనెలాఖరున డీసీసీ అధ్యక్షులను ప్రకటించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోంది. జిల్లా అధ్యక్ష పదవుల కోసం రాష్ట్ర చరిత్రలో ఇంతకుముందు ఎన్నడూలేని విధంగా కార్యకర్తలు, నాయకులు అభిప్రాయ సేకరణ చేయడంతో పాటు ప్రతిపక్షాలను ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొనగలిగే నేతలను పార్టీ గైడ్ లైన్స్ ప్రకారం గుర్తించారు. వివిధ సమీకరణలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జాబితాను ఫైనల్ చేయనున్నారు.

**టాప్ న్యూస్**

### పసిడి ధరలు రివర్స్
- మళ్ళీ క్రమంగా పైకి...



02

### అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం
- కేసీఆర్ కుటుంబ నైజం
- జుబ్లీహిల్స్ ప్రచారంలో సీతక్క ఫైర్




02

### బరిలో 58
- జుబ్లీహిల్స్ ఫైట్




03





# బస్సులో.. బుగ్గి
## 19 మంది సజీవ దహనం
### ఉలిక్కిపడ్డ తెలుగురాష్ట్రాలు .. కర్నూలు జిల్లాలో దారుణం

- మృతులలో ఆరుగురు తెలంగాణ వాసులు.. 11మంది ఏపీ
- బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ , సీఎంలు రేవంత్, చంద్రబాబు దిగ్భ్రాంతి
- ప్రమాదస్థలికి తెలంగాణ మంత్రి జూపల్లి.. ఏపీ హోం మంత్రి అనిత
- బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నాం: మంత్రి పొన్నం
- కర్నూలు దుర్ఘటనపై 16 బృందాలతో దర్యాప్తు : హోం మంత్రి అనిత
- ప్రమాదం వెనుక కుట్ర ఉందని అనుమానం కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

....తెల్లవారుజామున 3 గంటల సమయం. హైదరాబాద్ నుంచి బెంగళూరు హైవేపై బస్సు రయ్ రయ న దూసుకు వెళ్తోంది. తమ గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. ఊహించని ఉపద్రవం. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో ఆకస్మిక మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఈ పెనువిషాదం రెండు తెలుగురాష్ట్రాలను ఉలికిపాటుకు గురిచేసింది.

వివరాలు 2లో

### కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా
#### బాధితులకు తక్షణ సహాయచర్యలు

హైదరాబాద్: కర్నూలు జిల్లా బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయకచర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎస్, డీజీపీతో మాట్లాడారు. తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. గద్వాల కలెక్టర్, ఎస్పీ ఘటనాస్థలికి వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

### సర్కార్‌కు టెండర్ల కిక్కు!
#### మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు

95 వేల అప్లికేషన్లతో సర్కార్‌కు రూ.2,854 కోట్ల ఆదాయని
అప్లికేషన్లు రంగారెడ్డి డివిజన్‌లో అత్యధికం..
అత్యల్పంగా ఆదిలాబాద్

03

### కర్నూలు బస్సు ప్రమాదం కారకులపై కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

02

### కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా
#### బాధితులకు తక్షణ సహాయచర్యలు

వివరాలు 2లో



వివరాలు 2లో

### బస్సు ప్రమాద స్పాట్‌కు మంత్రి జూపల్లి





# బస్సులో.. బుగ్గి

## 19 మంది సజీవ దహనం

**ఉలిక్కిపడ్డ తెలుగురాష్ట్రాలు .. కర్నూలు జిల్లాలో దారుణం**

మృతులలో ఆరుగురు తెలంగాణ వాసులు.. 11మంది ఏపీ

బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ , సీఎంలు రేవంత్, చంద్రబాబు దిగ్భ్రాంతి

ప్రమాదస్థలికి తెలంగాణ మంత్రి జూపల్లి.. ఏపీ హోం మంత్రి అనిత

బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నాం: మంత్రి పొన్నం

కర్నూలు దుర్ఘటనపై 16 బృందాలతో దర్యాప్తు : హోం మంత్రి అనిత

ప్రమాదం వెనుక కుట్ర ఉందని అనుమానం కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

**కర్నూలు, మహా :** కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టదంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నారు. ప్రమాద మృతులలో ఆరుగురు తెలంగాణ వాసులు ఉన్నారు. మొత్తం 15మంది టికెట్లు బుక్ చేసుకోగా, ఒకరు బస్ ఎక్కలేదు. 14మందిలో 8మంది సేఫ్ గా ఉండగా, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్రమంత్రి బండి సంజయ్, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, వైసీపీ అధినేత జగన్ తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి జూపల్లి క్రిష్ణారావు సంఘటనా స్థలానికి వెళ్ళగా, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘటన గురించి ఆరా తీయడంతో పాటు తక్షణ సాయం ప్రకటించారు. చంద్రబాబు ఆదేశాలతో ఏపీ మంత్రులు అనిత, రాంప్రసాద్ లు రంగంలోకి దిగారు.

**బస్సు ప్రమాదం.. ప్రయాణికుల పూర్తి జాబితా ఇదే...**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ప్రమాదానికి గురైన బస్సులో బస్సులో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం .సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), ఎం.జి. రామారెడ్డి (50), ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారు.

**ప్రాణాలతో బయటపడిన వారు వీరే..**

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

**మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం**

ఏపీలోని కర్నూలు శివారులో జరిగిన బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ప్రమాదంలో చనిపోయిన తెలంగాణ పౌరుల కుటుంబాలకు రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల ఆర్థికసాయం అందిస్తామని వెల్లడించింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ దురదృష్టకర ప్రమాదం తనను ఎంతగానో బాధిస్తోందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు తక్షణ సాయం కింద రూ.50 వేల పరిహారాన్ని ప్రకటించారు.

**16 బృందాలతో దర్యాప్తు : హోం మంత్రి అనిత**

కర్నూలు: కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. "బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది" అని ఎస్పీ వివరించారు.

**బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నాం: మంత్రి పొన్నం**

కర్నూల్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన తనను తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాదంపై ఆరా తీశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా ఉంటే రవాణాశాఖకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు, కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో ఫోన్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రతిరోజు వేలాది మంది ప్రయాణం చేస్తుంటారని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రవాణా శాఖ మంత్రులు, రవాణా శాఖ కమిషనర్ల సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. స్పీడ్ లిమిట్ ప్రమాదాలను నివారిస్తుందని.. ఇలాంటి నిబంధనలను కఠినతరం చేస్తాం. బస్సులపై రోజువారీ రవాణా శాఖ తనిఖీలు చేపడుతుంటే వేధింపులు అంటున్నారని.. వదిలేస్తే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించామని.. అవసరమైన సహాయక చర్యలు చేపట్టామన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

### కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా

**బాధితులకు తక్షణ సహాయచర్యలు**

కర్నూలు జిల్లా బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయకచర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎస్, డీజీపీతో మాట్లాడారు. తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. గద్వాల కలెక్టర్, ఎస్పీ ఘటనాస్థలికి వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.


## ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి



**కర్నూలు, మహా:** కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ ప్రమాదంలో గొల్ల రమేశ్ (35), ఆయన భార్య అనూష (30), కుమార్తె మన్విత (10), కుమారుడు మనీశ్ (12) మృతి చెందారు. అయితే ఇటీవల, రమేష్ తన కుటుంబంతో హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం వారిని బలి తీసుకుంది. మొత్తం ఫ్యామిలీ మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

## రియల్ హీరో.. శభాష్ రమేష్

**మంటల మధ్య ఆరుగురి ప్రాణాలు కాపాడాడు.. అతనిపై ప్రసంశలు కురిపిస్తున్న జనం**



**కర్నూల్, మహా:** కర్నూల్ ప్రమాద సమయంలో బస్సులో ఉన్న రమేష్ అనే వ్యక్తి తన తోటి ఆరుగురు ప్రయాణికుల్ని ప్రాణాలకు తెగించి కాపాడాడు. ప్రమాద సమయంలో బస్సులో మంటలు చెలరేగి, చుట్టూ వ్యాపించాయి. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా హాహాకారాలు చేస్తూ బస్సులో చిక్కుకుపోయారు. బయట నుంచి సహాయం అందించేందుకు వీలుకాలేదు. అప్పుడే నేనున్నాంటూ బస్సులో రమేష్ అనే ప్రయాణికుడు ప్రాణాలకు తెగించాడు. బస్సు అద్దం పగలగొట్టి తనతో పాటు మరో ఆరుగురిని బయటకు రప్పించాడు. ఈ విషయాన్ని ప్రమాదం జరిగిన సమయంలో హిందూపురం నుంచి నంద్యాలకు వెళ్తున్న ప్రత్యక్ష మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో నేను హిందూపురం నుంచి నంద్యాలకు నా కారులో వెళ్తున్నా. అద్దలు పగలగొట్టుకుని బయటకు వస్తున్న ఆరుగురు ప్రయాణికుల్ని నా కారులో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించా. మంటలు వ్యాపిస్తుంటే బస్సు లోపల రమేష్ అనే వ్యక్తి అద్దాలు పగలగొట్టి ప్రయాణికుల ప్రాణాల్ని కాపాడారు. ఆస్పత్రికి చికిత్స పొందుతున్న రమేష్‌తో పాటు మిగిలిన ప్రయాణికులు క్షేమంగా ఉన్నారు. బస్సు చుట్టూ మంటలు అంటుకున్నాయి. లోపలి నుంచి బయటకు వచ్చేందుకు.. బయట నుంచి బస్సు లోపలికి వెళ్లి ప్రయాణికుల్ని కాపాడేందుకు వీలు లేదు' అని పేర్కొన్నారు.

## పుట్టిన రోజు నాడు ప్రాణాలతో బయటపడ్డా..

**ఆ దేవుడు నాకు పునర్జన్మ ప్రసాదించాడు**

**బస్సు ప్రమాదం నుంచి బయటపడ్డ రాంరెడ్డి ఎమోషనల్**



**కర్నూల్, మహా:** పుట్టిన రోజు నాడు ప్రాణాలతో బయటపడ్డానని.. ఆ దేవుడు నాకు పునర్జన్మ ప్రసాదించాడని కర్నూలు బస్సు అగ్ని ప్రమాదంలో నుంచి బయటపడ్డ రాంరెడ్డి అనే ప్రయాణికుడు ఎమోషన్ అయ్యాడు. ఇలాంటి ప్రమాదాలు ఇంకెప్పుడూ జరగకూడదని.. కళ్ల ముందు అలాంటివి చూడకూడదని అన్నారు. దెబ్బకు బస్సు ఎక్కొద్దనే భయం పుట్టిందని చెప్పుకొచ్చారు. 'ప్రమాదం జరిగేప్పటికి నేను గాఢ నిద్రలో ఉన్నాను. ప్రమాదం ఎలా జరిగిందో కూడా నాకు తెలియదు.. కొంతమంది డోర్లు పగులకొడుతుండటంతో ఆ శబ్దానికి నిద్రలేచా. ఏం జరుగుతుందని అడిగేలోపే బస్సు మొత్తం నల్లటి పొగతో నిండిపోయింది. ఏమవుతుందో ఏం అర్థంకాలేదు. ఈలోపే కొంతమంది బస్సు అద్దాలు పగులకొట్టి కిందకు దూకేశారు. ఆ టైమ్‌లో ఎవరో నన్ను కూడా బయటకు లాగేశారు. నన్ను బయటకు ఎవరు తీసుకెళ్లారో.. నా చెయ్యి పట్టుకుని లాగారా.. కాలు పట్టుకుని లాగారా.. అనేది కూడా అర్థం కాలేదు. చూసుకునేసరికి బస్సు బయట ఉన్నా.' అని రాంరెడ్డి అనే ప్రయాణికుడు ప్రమాదం నుంచి తాను ఎలా బయటపడ్డాడో వివరించారు. బస్సులో నేను చివరి సీటులో కూర్చున్నా.. కాబట్టే అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయపడ్డానని వ్యాఖ్యానించారు.

## ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకోం

**బస్సు ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ రూల్స్ విషయంలో రాజీ పడొద్దు**

కర్నూలు ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించాం: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు.

**త్వరలోనే ఒక కమిటీ ఏర్పాటు..**

రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు.

## బస్సు ప్రమాద స్పాట్ కు మంత్రి జూపల్లి

**గద్వాల, మహా :** కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలిని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ప్రమాదంపై గద్వాల జిల్లా కలెక్టర్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యల వివరాలు మంత్రి జూపల్లి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై మంత్రి జూపల్లి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. డ్రైవర్ నిర్లక్ష్యం ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారని చెప్పారు. డ్రైవర్లను ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ల మీద చర్యలు తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఘటనలపై బాధ్యత వహించి.. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత యాజమానులపై ఉందని వెల్లడించారు. ఇక, ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు ప్రయాణికులు మరణించగా, పది మంది ప్రమాదం నుంచి బయట పడ్డారని, కొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని చెప్పకొచ్చారు. బైక్ ఢీకొన్న వెంటనే బస్సును ఆపి ఉంటే ప్రమాద తీవ్రత తక్కువగా ఉండేదని అభిప్రాయపడ్డారు.

## కర్నూలు బస్సు ప్రమాదం కారకులపై కఠిన చర్యలు

**సీఎం చంద్రబాబు**



**అమరావతి:** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.

## స్లీపర్ బస్సులతో.. యమా డేంజర్

**హైదరాబాద్, మహా :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారియరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి NOC తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో ఆల్ట్రేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు ఆల్ట్రేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారియర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్ట్రేషన్ చేయించింది.

## అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం

**కేసీఆర్ కుటుంబ నైజం.. జూబ్లీహిల్స్ ప్రచారంలో సీతక్క ఫైర్**

**జూబ్లీహిల్స్, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు. శుక్రవారం బోరబండలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని సీతక్క ప్రసంగించారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అవుతుందని అన్నారు. మూడు పర్యాయాలు బీఆర్ఎస్‌ను గెలిపించారు.. కనీసం మంచినీళ్లు లేవు, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని విమర్శించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు.. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిస్తే జూబ్లీహిల్స్‌లో సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. నవీన్ యాదవ్ మీద బీఆర్ఎస్ నేతలు కేసీఆర్(KCR), కేటీఆర్, హరీష్ రావు తప్పుడు కూతలు కూస్తున్నారని సీరియస్ అయ్యారు. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ ప్రచార రథం ఇస్తేనే కేసీఆర్ పార్టీ పెట్టారు. తొలి నాళ్లలో బీఆర్ఎస్ ప్రచారానికి నవీన్ యాదవ్ కుటుంబ డబ్బులు వాడుకున్నారు. ఇప్పుడు నవీన్ యాదవ్‌పై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం కేసీఆర్ కుటుంబ నైజం.. నాడు చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబాన్ని వాడుకొని ఇప్పుడు విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరు.. బీఆర్ఎస్ పార్టీలో రౌడీ షీటర్లు చేరారు.. బాలికలను వేధించిన, చిన్న పిల్లలను ఇబ్బంది పెట్టిన వ్యక్తులను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు.. రౌడీ షీటర్లకు స్వయంగా కేటీఆర్ దండేసి దండం పెట్టి కాళ్ళు మొక్కుతున్నారు.. కానీ ఒకప్పుడు కేసీఆర్‌కు అండగా నిలిచి ఆర్థిక సహాయం ఆదరించిన చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత కూతురు కవితనే వేధించి కేటీఆర్ బయటకి పంపారు. సొంత ఆడబిడ్డ కవితనే ఓర్వలేని కేటీఆర్ ఇతర ఆడబిడ్డలను సహిస్తారా? అని అడిగారు.

### పసిడి ధరలు రివర్స్

**మళ్ళీ క్రమంగా పైకి...**

మహా బిజినెస్: పసిడి ప్రియుల ఆశలు ఆవిరయ్యాయి. గత కొన్ని రోజులుగా తగ్గుదల బాట పట్టిన బంగారం ధరలు ఒక్కసారి రివర్స్ అయ్యాయి. ఈ క్రమంలో గురువారంతో పోలిస్తే శుక్రవారం బంగారం ధరలు ఎగిశాయి. బంగారం ధర 22 క్యారెట్లు రూ.350 పెరిగి 1,15,000 దగ్గర ఆగగా, 24 క్యారెట్ల బంగారం రూ.380 పెరిగింది. 1,25,460గా ధర ఉంది.

# బరిలో 58.. జూబ్లీహిల్స్ ఫైట్

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి కీలక ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. స్క్రూటినీ తర్వాత మొత్తం 81 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు. శుక్రవారం వారిలో 23 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సాధారణంగా ఒక్కో బ్యాలెట్ యూనిట్ లో 16 మంది అభ్యర్థుల పేర్లు గుర్తులు ఉంటాయి. ప్రస్తుతం 58 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో నాలుగు ఈవీఎం బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఇది కాస్త టెన్షన్ పెట్టించే అంశంగా చెప్పొచ్చు. వృద్ధులు కన్ఫ్యూజ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. నామినేషన్ల దాఖలు, విత్ డ్రా ముగియడంతో అభ్యర్థులు ఇక ప్రచారంపై ఫోకస్ పెట్టనున్నారు. వచ్చే నెల 11న ఈ ఎన్నికలు జరగనుండగా.. 9వ తేదీ సాయంత్రం వరకే ప్రచారానికి అవకాశం ఉంటుంది. 14న ఫలితాలను విడుదల చేయనున్నారు.

# సర్కార్‌కు టెండర్ల కిక్కు!

## మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు

### 95 వేల అప్లికేషన్లతో సర్కార్‌కు రూ.2,854 కోట్ల ఆమ్దాని

### అప్లికేషన్లు రంగారెడ్డి డివిజన్‌లో అత్యధికం.. అత్యల్పంగా ఆదిలాబాద్



**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వానికి వైన్స్ టెండర్లు కాసుల పంట పండించాయి. (23) గురువారంతో మద్యం దుకాణాలను దరఖాస్తులు సమయం ముగియడంతో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు వివరాలు వెల్లడించారు. తెలంగాణలోని 2,620 మద్యం షాపులకు 95, 137 దరఖాస్తులు వచ్చాయి. దీంతో రాష్ట్ర ఖజానాకు రూ.2,854 కోట్ల మేర ఆదాయం లభించింది. గత ఏడాది రూ.2,640 కోట్లు ఆదాయం రాగా.. ఈ సారి మరో రూ.200 కోట్ల మేర పెరిగింది. అయితే, దరఖాస్తులకు నిన్న చివరి రోజు కావడంతో 4,82 దరఖాస్తులు వచ్చాయి. ఓబీసీ బంద్ తో పబ్లిక్ ట్రాన్స్ పోర్టు నడవకపోవడం, కొన్నిచోట్ల బ్యాంకులు పనిచేయకపోవడం వంటి పరిస్థితులను దృష్టి ఉంచుకొని ఎక్సైజ్ శాఖ మద్యం షాపులకు దరఖాస్తుల గడవును శుక్రవారంతో వరకు పొడిగించిన విషయం తెలిసిందే. కాగా, అత్యధికంగా రంగారెడ్డి డివిజన్లో 29,420 రాగా, అతి తక్కువగా ఆదిలాబాద్ డివిజన్లో 4,154 అప్లికేషన్లు వచ్చాయి.

**జిల్లాల వారీగా దరఖాస్తుల వివరాలు..**

- అదిలాబాద్ - 771
- కోమురం భీమ్ అసిఫాబాద్ - 680
- మంచిర్యాల్ - 1712
- నిర్మల్ - 991
- హైదరాబాద్ - 3201
- సికింద్రాబాద్ - 3022
- జగిత్యాల - 1966
- కరీంనగర్ - 2730
- పెద్దపల్లి - 1507
- రాజన్న సిరిసిల్ల - 1381
- ఖమ్మం - 4430
- కొత్తగూడెం - 3922
- జోగులాంబ గద్వాల - 774
- మహబూబ్‌నగర్ - 2487
- నాగర్‌కర్నూల్ - 1518
- వనపర్తి - 757
- మెదక్ - 1420
- సంగారెడ్డి - 4432
- సిద్దిపేట్ - 2782
- నల్లగొండ - 4906
- సూర్యపేట్ - 2771
- యాదాద్రి భువనగిరి - 2776
- కామారెడ్డి - 1502
- నిజామాబాద్ - 2786
- మల్కాజిగిరి - 5168
- మేడ్చల్ - 6063
- సరూర్‌నగర్ - 7845
- శంషాబాద్ - 8536
- వికారాబాద్ - 1808
- జనగామ - 1697
- జయశంకర్ భూపాలపల్లి - 1863
- మహబూబాబాద్ - 1800
- వరంగల్ రూరల్ - 1958
- వరంగల్ అర్బన్ - 3175

# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి, మహా:** రైతుల పండించిన ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐ కె పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు... ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని అడిగి తెలుసు కున్నారు. కొనుగోలు కేంద్ర లోని రైతులతో కలెక్టర్ మాట్లడుతూ ధాన్యం ఏమైనా తడిసినవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపు నుండి టార్పలిన్ ఇవ్వడం జరిగింది కదా, ధాన్యం టార్పాలిన్ పై పోసిఆరబెట్టాలన్నారు. అప్పుడు ఎంత వర్షం వచ్చినా ధాన్యం తడవదు అన్నారు. ఇంకో రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు.రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికప్పుడు తూకం వేసి లారీ లో లోడ్ చేసి సంబంధిత మిల్లుల కు పంపించాలి అన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు . ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలి న్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఇప్పుడే పంట కోతలు చేపట్ట వద్దన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మహా:** వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలోని శ్రీ సాయి జిన్నింగ్ మిల్ లో శుక్రవారం రోజున నూతనంగా పత్తి కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే పత్తిని అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఎనిమిది శాతం కంటే తక్కువ తేమ ఉన్న పట్టిన తీసుకువచ్చి 8110 రూపాయల మద్దతు ధర పొందాలని తెలిపారు.

# లబ్ధిదారుల ఖాతల్లో సకాలంలో డబ్బులు... జిల్లా కలెక్టర్



**భువనగిరి, మహా:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వివిధ దశలో పూర్తయిన వెంటనే తమ ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ...గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, అందులో ఎన్ని ఇండ్లు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయిన లబ్ధిదారుడు లలిత నాగార్జున గౌడ్ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 3 దశల్లో 4 లక్షలు రూపాయలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహ ప్రవేశం చేయాలని తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో సీఎం ఆకస్మిక పర్యటన

## 'పెట్ అండ్ ప్లే పార్క్' పనులు పరిశీలించిన రేవంత్

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45 లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ 'పెట్ అండ్ ప్లే పార్క్' పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పలు వివాహ శుభకార్యాలకు హాజరై తిరిగి వస్తున్న సందర్భంలో పార్క్ వద్ద ఆగి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. చెత్తా చెదారంతో నిండిన ఆ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా, పార్క్ నిర్మాణం చేయాలని ముఖ్యమంత్రి గతంలో జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పార్క్‌లో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి ఆకస్మికంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్క్‌లో పనిచేస్తున్న కూలీలకు ఆప్యాయంగా పలకరించారు. పనులకు సంబంధించిన వివరాలతో పాటు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# కేసీఆర్ అప్పుడు ఫామ్ హౌజ్.. ఇప్పుడు ఫామ్ హౌస్

## బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి, మహా:** పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని ఆరునెలలు నిద్రపోయినట్లు గా కేసీఆర్ రాజకీయం ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు శుక్రవారం రోజు యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా, చెట్టుకు హాయిగా కుర్చీ వేసుకొని, నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి పైన పడి ఏడుస్తున్నడన్నారు. కనీసం పార్టీ ఆఫీసు కు కూడా రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించుకుంటున్నడంటేనే ఆయనకు పార్టీ మీద ఉన్న గౌరవం ఏమిటో తెలిసిపోతుందన్నారు....అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్ , పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసే మా ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు...జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ అంటున్నాడు.. ఎందుకు గెలిపిస్తారు...? ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోఅన్నారు... బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణం చెప్పాలన్నారు.తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారన్నారు..ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ రౌడీ షీటర్ కు టికెట్ ఇచ్చిందని కేసీఆర్ అనటం బాధాకరమన్నారు...ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీషీటర్ అని కేసీఆర్ అవమానించాడు..బీసీలను రౌడీలుగా చూపించడానికి కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారు.. బీసీలు అంటే అంత చులకనగా కేసీఆర్ కు కనిపిస్తున్నారా..? బడుగు బలహీన వర్గాలను కించే పర్చేలా మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలి.. నవీన్ యాదవ్ పైన రౌడీ షీట్ ఉందా..? ఎన్ని కేసులు ఉన్నాయో కేసీఆర్ చూపించాలి.. అయ్య కేసీఆర్ ఏమో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీ షీటర్ అంటాడు.. కొడుకేమో సల్మాన్ ఖాన్ అనే రౌడీ షీటర్ కు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటడు.. సల్మాన్ ఖాన్ అనే వాడిపైన 32 కేసులు ఉన్నాయి.. కేటీఆర్ .. సిగ్గుందా ఎలా పార్టీలో చేర్చుకున్నవు..? .కేటీఆర్, కేసీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతుంటే బీఆర్ఎస్ లోని బీసీ నాయకులు ఎందుకు నోరు తెరవడం లేదు..? శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మధుసుదనాచారి లాంటివారు నోరు మెదపడం లేదు..? కల్వకుంట్ల కుటుంబం అహంకారాన్ని, బీసీ వ్యతిరేక చర్యలను బడుగులు బలహీన వర్గాలు గుర్తుపెట్టుకుని బుద్ధి చెప్పాలి..

## నేడు నార్సింగి మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టిప్రకాష్ గౌడ్

**గండిపేట, మహా :** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ లోని మంచిరేవులలో నేడు ఉదయం 11 గంటలకు, రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని అందుకోసం ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు.



## వరి ధాన్యం కోనుగులు కేంద్రాలను ప్రారంభించిన బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మహా:** రైతు ఆరుగాలం కష్టపడి పండిచిన వరి ధాన్యాన్ని సరైన మద్దతు ధర పొందాలంటే ధ్యానం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు... యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్ ,మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని కోరారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, మహా :** వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైనటువంటి వారికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఏవో అంజనిదేవి వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు



మహా పత్రిక
WWW.MAHAADAILY.COM
శనివారం, హైదరాబాద్ | 25-10-2025
ANN తెలుగు

మహా టెక్

# లక్షలోపే సూపర్ బైక్స్

## మైలేజీలో సూపర్.. బ్యాటరీ బంపర్

## ఎలక్ట్రిక్ బైక్ లకు మంచి మార్కెట్



జీఎస్టీలో మార్పులకు ఏ క్షణాన తెరతీశారో గానీ.. దేశంలో కొనుగోళ్ళ సందడి జోరుగా కొనసాగుతోంది. ఈ దీపావళికి ఏకంగా 6లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరగడం భారత ప్రజల కొనుగోలు శక్తికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇక ఎలక్ట్రిక్ బైక్ లకు ఇపుడున్న క్రేజ్.. డిమాండ్ తెలియంది కాదు. ధరలతో కొనుగోలుదారులను కంపెనీలు ఇట్టే ఆకర్షిస్తున్నాయి. కొత్త కొత్త ఫీచర్లు.. సంచలన ఆఫర్లు బిజినెస్ కు క్రేజ్ తెస్తున్నాయి. అటు కొనుగోలుదారులకు ఇటు వ్యాపారులకు పండుగ చేస్తున్నాయి. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్కూటర్లలో ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగం ఒకటి. ఈ పండుగల సీజన్‌లో రూ.1 లక్ష లోపు అందుబాటులో పలు టాప్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ఉన్నాయి. ఆ ఎలక్ట్రిక్ స్కూటర్లు, కంపెనీలు ఇచ్చే ఆఫర్లు ఒక లుక్కేయండి.

- మహా స్పెషల్

### ఓలా డిమాండ్

ఓలా ఎలక్ట్రిక్ లైనప్‌లో S1 ఎక్స్ అత్యంత సరసమైన స్కూటర్. రూ.94,999 (ఎక్స్-షోరూమ్) ధరతో మీరు 2 కివా గంటల బ్యాటరీ ప్యాక్‌తో S1 ఎక్స్ వేరియంట్‌ను కొనుగోలు చేయవచ్చు. IDC ప్రకారం.. ఇది 108 కిలోమీటర్ల పరిధిని, గంటకు 101 కిమీ గరిష్ట వేగాన్ని కలిగి ఉంది. ఈ ఇ-స్కూటర్ 7 కిలోవాట్ మిడ్-డ్రైవ్ మోటారుతో శక్తినిస్తుంది. 4.3-అంగుళాల ఎల్ సీడీ కన్సోల్, మూడు రైడ్ మోడ్‌లు (ఎకో, నార్మల్. స్పోర్ట్), టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి బ్లూటూత్ కనెక్టివిటీ ఫీచర్లు ఇందులో ఉన్నాయి.



### టీవీఎస్ ఐక్యూబ్

టీవీఎస్ ఐక్యూబ్ లైనప్ ఎంట్రీలెవల్ వేరియంట్ ధర రూ.94,434 (ఎక్స్‌షోరూమ్). ఈ ఇస్కూటర్ 2.2 kWh బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే 94 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. ఇది 4.4 kW BLDC హబ్‌మౌంటెడ్ మోటారుతో శక్తిని పొందుతుంది. ఐక్యూబ్ స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ ఫీచర్లు, రెండు రైడ్ మోడ్‌లతో 5అంగుళాల టీఎఫ్ టీ కన్సోల్‌ను కలిగి ఉంది.



### హీరో వీ2 ప్లస్

హీరో మోటోకార్ప్ ఎలక్ట్రిక్ విభాగం విడా లైనప్‌లో వి2 ప్లస్ ఉంది. దీని ధర రూ.85,300 (ఎక్స్‌షోరూమ్). ఇది 3.44 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌ను కలిగి ఉంది. ఒకే ఛార్జ్‌పై అరయ్‌సర్టిఫైడ్ 143 కిలోమీటర్ల పరిధిని అందిస్తుందని పేర్కొంది కంపెనీ. విడా వి2 ప్లస్ 6 కిలోవాట్ ఎలక్ట్రిక్ మోటారుతో మూడు రైడ్ మోడ్‌లతో శక్తినిస్తుంది. ఎకో, రైడ్, స్పోర్ట్. 7అంగుళాల కన్సోల్, కీలెస్ స్టార్ట్‌స్టాప్, క్రూయిజ్ కంట్రోల్, మరిన్ని ఫీచర్లు ఉన్నాయి.

### ఆర్బిటర్

ఆర్బిటర్ అనేది సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగానికి కొత్తగా జోడించింది. గత నెలలో ప్రారంభించిన టీవీఎస్ కొత్త ఇ-స్కూటర్ ధర రూ.1.05 లక్షలు (ఎక్స్-షోరూమ్). అయితే, PM ఇ-డ్రైవ్ పథకంతో దీని ధర రూ.1 లక్ష కంటే తక్కువగా ఉంటుంది. ఇది 3.1 విలోవాట్ హవర్ బ్యాటరీ ప్యాక్‌ను కలిగి ఉంది. ఇది ఒకే ఛార్జ్‌పై 158 కిలోమీటర్ల క్లెయిమ్డ్ రేంజ్‌తో ఉంటుంది. TVS ఆర్బిటర్‌లో క్రూయిజ్ కంట్రోల్, హిల్-హోల్డ్ కంట్రోల్, 5.5-అంగుళాల ఎల్ సీడీ కన్సోల్, యుఎస్ బీ ఛార్జింగ్, ఓటీఏ అప్‌డేట్‌లు, అనేక ఇతర అధునాతన ఫీచర్లు ఉన్నాయి.





### ఆంపియర్

అత్యంత తక్కువ ధరల జాబితాల్లో ఆంపియర్ మాగ్నస్ నియో ఎలక్ట్రిక్ స్కూటర్ ఉంది. దీని ధర రూ.84,999 (ఎక్స్‌షోరూమ్). ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ 2.3 కిలోవాట్ హవర్ ఎల్ ఎఫ్ పీ బ్యాటరీ ప్యాక్‌తో శక్తినిస్తుంది. ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే 8595 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఇది 1.5 కిలోవాట్ బీఎల్ డీసీ హబ్‌మౌంటెడ్ మోటారును ఉపయోగిస్తుంది.గరిష్టంగా 65 కి.మీ/గం వేగాన్ని కలిగి ఉంటుంది.



### ఓలా, ఉబర్ సంస్థలకు పోటీగా కేంద్రం

# భారత్ ట్యాక్సీ..

### త్వరలో సేవలు షురూ

మహా స్పెషల్ : భారత్ ట్యాక్సీ.. త్వరలో దేశాన్ని ఏలబోతుంది. ఓలా, ఉబర్, రాపిడో లాంటి వాటికి చెక్ పెడుతూ సురక్షిత ప్రయాణానికి భరోసా ఇవ్వనుంది. ప్రజా రవాణాలో రాజ్యమేలుతున్న ఓలా, ఐబర్, ర్యాపిడో వంటి సంస్థలకు పోటీగా కేంద్రం 'భారత్ ట్యాక్సీ'ని డ్రైవర్లకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీన్ని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇగవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలో నవంబర్ నుంచి ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. మొదట భారత్ ట్యాక్సీ ద్వారా సొంతవాహనాలు కలిగిన 650 మంది డ్రైవర్లు దేశ రాజధానిలో ఈ సేవలు అందించనున్నారు. ప్రైవేట్ సంస్థల యాప్ అధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని ఏళ్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై డ్రైవర్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ సమాధానంగా కేంద్రం తీసుకువస్తున్న ఈ భారత్ ట్యాక్సీలో నమోదుకు డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరంలేదు. మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో తీసుకురావలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## రాష్ట్రస్థాయి పోటీలకు కాసిపేట గురుకుల పాఠశాల విద్యార్థులు

**ఉమ్మడి ఆదిలాబాద్ అండర్ 19 వాలీబాల్ జిల్లా జట్టు**



**బెల్లంపల్లి, మహా:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర కాసిపేట్ లో నిర్వహించిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ముగించుకొని భువనగిరిలో ఈనెల 24 నుండి 26 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్న వాలీబాల్ జట్టుకు ప్రిన్సిపల్ ఉటూరి సంతోష్ శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ధైర్యంతో పాటు జయాపజయాలను సమానంగా పంచుకునే అవకాశం ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా మన ఆదిలాబాద్ జట్టు మెడల్స్ తో రావాలని దిశానిర్దేశం చేశారు. డి ఐ ఈ ఓ కే. అంజయ్య అండర్ 19 వాలీబాల్ జట్టుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హరీష్, పి ఈ టి రాజేందర్, పిఈటి వామన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కాసిపేట పాఠశాల కళాశాల అధ్యాపక బృందం క్రీడాకారులకు పుష్పగుచ్చమిచ్చి విజయంతో తిరిగి రావాలని వెల్లడించారు.

## కెయూ డిగ్రీ పరీక్ష ఫీజు గడువు ఈనెల 27 వరకు పెంపు

**విద్యార్థులు ఆన్లైన్ చెల్లించి కళాశాలలో దరఖాస్తు అందజేయాలి**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి,మహా:** కాకతీయవిశ్వవిద్యాలయం డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువు ఈనెల 27వ తేదీ వరకు పొడిగించినట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ అధికారులు ఉత్తర్వులు జారీచేశారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు గతంలో తెలుపబడిన 23 వరకు ఉండగా గడువు ముగియడంతో మరో నాలుగు రోజులు పెంచి ఈనెల 27 వరకు ఫీజు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు వివరించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ విద్యార్థిని విద్యార్థులు గమనించాలని సూచించారు. పరీక్ష ఫీజును ఆన్లైన్ మీ సేవ సెంటర్ ద్వారా చెల్లించి ఆ రసీదు ప్రతులను కళాశాలలో ఇచ్చే దరఖాస్తును నింపి జత చేసి కార్యాలయ విభాగంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించవచ్చని పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

# పత్తి కొనుగోళ్లు ప్రారంభం



**ఆదిలాబాద్ మహా :** రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4 లక్షల 31 వేల 42 ఎకరాలు కాగా దిగుబడి దాదాపు 33లక్షల 46వేల 926 మెట్రిక్ టన్నులుగా ఉండనుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని, రైతులకు ఏవైనా సందేహాలు, సమస్యలుంటే దానిని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే త్వరలోనే సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మార్కెటింగ్ ఏడి గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాఠీ, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, మార్కెటింగ్ ఏఎం (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 5కె-రన్



**ఆదిలాబాద్ మహా :** పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన 5కె రన్ కుఆయన హాజరై జెండా ఊపి రన్ ను ప్రారంభించడమే కాకుండా అందరితో కలిసి 5 కిలో మీటర్లు పరుగెత్తి ఆదర్శంగా నిలిచారు. శుక్రవారం ఉదయం దాదాపు 1500మంది తో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ప్రారంభమైన 5కె రన్ పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్ గుండా కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు చేరుకుంది. ప్రస్తుతం ప్రశాంత జిల్లాకు కారణం ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే అని జిల్లా ఎస్పీ అన్నారు.వారి జ్ఞాపకార్థం, వారి త్యాగాలను స్మరిస్తూ వారం రోజుల పాటు నిర్వహించే అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క పోలీసు పండుగలను త్యాగం చేసి ప్రజారక్షణకై విధులు నిర్వర్తిస్తుంటారని తెలియజేశారు. ప్రజలను మోసం చేస్తున్న దొంగలను పట్టుకోవడానికి కేడీలను పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తూ ప్రాణాలను సైతం విడిచిన ఘటనలను గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో హాఫ్ మారథాన్ ఏర్పాటు చేయనున్నట్లు దీనికి ప్రతి ఒక్క యువత సంసిద్ధమై హాఫ్ మారతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, హాసీబుల్ల, పట్టణ సిఐలు, ఎస్ఐలు, ప్రజలు, స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**ఆదిలాబాద్ మహా :** దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న యువకులు అత్యాశకు వెళ్లి మోసపోవద్దు

- పార్ట్ టైమ్ ఉద్యోగం పేరుతో ఆన్‌లైన్ మోసాల పట్ల భద్రం
- సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు
- మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ హితవు



**మందమర్రి, మహా :** చదువుకున్న యువకులు డబ్బుల అత్యాశకు వెళ్లి మోసపోవద్దని మందమర్రి ఎస్సై రాజశేఖర్ హితవు పలికారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ఆన్‌లైన్ మోసాల పట్ల భద్రంగా ఉండాలని పోలీస్ శాఖ పదే పదే మీడియా ద్వారా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ఇంకా మోసపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మందమర్రి పట్టణం ఫస్ట్ జోన్ ప్రాంతానికి చెందిన ఒక నిరుద్యోగ యువకుడు 'గూగుల్ రివ్యూ మేనేజ్‌మెంట్' సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి, సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశతో 48,500/ రూపాయలు మోసపోయాడని చెప్పారు. ఈ సంఘటనలో సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్క్‌లు (ఉదాహరణకు : 5స్టార్ రేటింగ్ ఇవ్వడం) పూర్తి చేయించి, రూ. 200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించి, ఆ తరువాత, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, ఇది 'చివరి ఆర్డర్' అని చెప్పి, బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేశారని వెల్లడించారు. ఈ క్రమంలో ఆయన 48,500/ రూపాయలు నష్టపోయాడని వివరించారు. ఇటువంటి మోసపూరిత వ్యక్తుల వలలో ఎవరూ చిక్కుకోకుండా ఉండేందుకు, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దని పోలీస్ శాఖ హెచ్చరిస్తుందని పేర్కొన్నారు. అలాగే, బ్యాంక్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్‌లోగానీ, మెసేజ్‌ల ద్వారా గానీ ఎవరికీ ఇవ్వద్దని తెలిపారు. అనుమానాస్పద లింక్‌లు, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌కు స్పందిస్తే సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇచ్చినట్టే అవుతుందని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే జాతీయ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు డయల్ కాని, www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చెయ్యాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు, పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్సై రాజశేఖర్ వివరించారు.

## చిరు వ్యాపారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసిన ఎర్రబెల్లి



**వరంగల్ మహా;** ఎన్ఈసిసి వరంగల్ జోనల్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వరంగల్ నగరం ఓసిటీ లోని వారి నివాసం వద్ద ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులకు ఎగ్ కార్ట్స్ (బండ్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సుమారు 100 మంధి లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ ను ఇవ్వడం జరిగింధి. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఎగ్ కార్ట్స్ స్కీమ్ వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూనే ప్రతిరోజు ఒక గుడ్డు తినాలి అనే నినాదం పై కోడిగుడ్ల వినియోగం పెంపొందించుటకు ఈ స్కీమును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. లబ్ధిదారులందరూ ఈ స్కీమును సద్వినియోగం చేసుకొని మీరు ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు.

## ప్రజలు పొదుపు, బీమా, పెన్షన్ సేవలు వినియోగించుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి / మంచిర్యాల, మహా :** స్థానిక గద్దరాగడి ప్రజలు పొదుపు, బీమా, పెన్షన్ సేవలు ఇకనుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గద్దరాగడిలో సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఏ.జి.ఎం.) రాధాకృష్ణ, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో వచ్చాయని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేస్తూ ప్రజలకు బ్యాంకు డిపాజిట్లు, సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారానికి మొక్కలు పెంచిన కూలీలకు డబ్బులు ఇవ్వాలి

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సిఐటియు వినతి**



**మంచిర్యాల, మహా :** హరితహారానికి మొక్కలు పెంచిన కూలీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో హరితహారం మొక్కలు పెంచడానికి 12 ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యుల మొక్కలు పెంచారని తెలిపారు. ఇలా పెంచిన మొక్కలను 2018 19, 20 సంవత్సరాలలో తీసుకున్న అధికారులు వారి డబ్బులు ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులకు చెల్లించలేదని ఆయన స్పష్టం చేశారు. ఇందులో కేవలం 2020 సంవత్సరానికి చెందినవి మాత్రమే డబ్బులు చెల్లించారని వివరించారు. ఇంకా తమకు డబ్బులు రావాలని గతంలో మున్సిపల్ కమిషనర్లకు, జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన అధికారులు కనికరం చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కొంతమంది అధికారులను సంప్రదిస్తే పెంచిన మొక్కలకు సంబంధించిన మొత్తం డబ్బులు ఎస్. హెచ్. జి సభ్యులకు ఇచ్చినట్లు రికార్డుల్లో ఉందని వెల్లడించారని ఆయన వాపోయారు. ఇలా మాయమైన డబ్బులపై విచారణ చేపట్టి దోశలపై ప్రభుత్వ శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు దాసరి రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, అనిత, సుజాత పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్డిఓగా టి.సుమ



**వరంగల్ మహా;** వరంగల్ ఆర్డి ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన టి సుమ శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్ డి ఓ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్డి ఓ గా నియమితులైన సుమా గతం లో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజెషన్) గా సేవలు అందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడం తో పాటు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి, మూత్రశాలలు సరిపడా ఉండాలని, ఫ్లోరింగ్, రూఫ్, ఫర్నిచర్ తో కూడిన భోజనశాలల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిత్యం సందర్శిస్తూ ఆయా పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**మున్సిపల్ కమిషనర్లకు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం**



**మందమర్రి, మహా :** మందమర్రి, రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మందమర్రి, రామకృష్ణాపూర్ మున్సిపల్ కార్యాలయాలనుసందర్శించారు. కార్యాలయంలోని పలు రిజిస్టర్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ తుంగపండి రాజలింగు, జి రాజులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వెల్లడించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీల లో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేసి, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్

**మహా ;** వరంగల్ జిల్లా లోని దివ్యంగులకు వయోవృద్ధులకు సంబంధించిన ప్రత్యేక గ్రీవెన్స్‌పై జిల్లా సంక్షేమ అధికారిణి ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం ప్రతి నెల నాల్గవ శనివారం స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందనితేదీ 25.10.2025 ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో ఈ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని దీనిని దివ్యాంగులు వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బ్యాంకు ఖాతా తెరవడానికి నలుగురు నామినీలు

**నవంబర్ 1 నుంచి నిబంధన అమలు**

**వరంగల్ మహా;** బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. కానీ ఇక పై నలుగురిని నామినీగా ఉంచే వీలుంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1, 2025 నుంచి అమల్లోకి రానున్నాయి. మన దేశంలోని బ్యాంకుల్లో దాదాపు రూ.67,000 కోట్లకు పైగా డబ్బు ఎవరూ వెనక్కి తీసుకోకుండా అలా ఉండిపోయింది. ఖాతాదారుడు మరణించిన తర్వాత, ఉన్న ఒక్క నామినీ అందుబాటులో లేకపోవడం, లేదా క్లెయిమ్ చేసుకోకపోవడం వల్ల ఇలా జరుగుతోంది. దీంతో కుటుంబ సభ్యులు, డబ్బులు వెనక్కి తీసుకోవడం కోసం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇవి బ్యాంకు పొదుపు ఖాతా, ఫిక్స్డ్, రికరింగ్ డిపాజిట్ ఖాతాల తో పాటు, లాకర్లకూ కూడా వర్తిస్తాయని సమాచారం.

### ఒకేసారి నలుగురి నామినిలు

మీరు మీ ఖాతాకు ఒకేసారి నలుగురిని నామినీలుగా పేర్కొన వచ్చు. అంతేకాదు ఎవరికి ఎంత వాటా (శాతం) వెళ్లాలి అన్నదీ మీరే నిర్ణయించుకోవచ్చు. ఉదాహరణకు జీవిత భాగస్వామికి 50 శాతం, మిగతాది పిల్లలకు అన్నట్లు పంపకాలు చేయొచ్చు.

### ఒకరి తర్వాత మరొకరు

నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయొచ్చు అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, రెండో నామినీకి అర్హత వస్తుంది. వారూ లేకపోతే మూడో వారికి...ఇలా ఒకరి తర్వాత మరొకరికి అవకాశం ఉంటుంది. డిపాజిట్ ఖాతాలకు పైన పేర్కొన్న రెండు పద్ధతుల్లో మీకు నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. అంతేకాకుండా నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇమెయిల్ ఐడీ వంటి వివరాలూ తప్పక ఇవ్వాలని దీనివల్ల అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులభంగా సంప్రదించగలదు.

ANN తెలుగు
మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ | 25-10-2025 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM


# పోలీస్ అమర వీరుల త్యాగాలను వృదా కానివ్వం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ హన్మకొండ మహా;** విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం అర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను వృధా కానివ్వమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్, స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మూడ్ రిజర్వ్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది తో పాటు పాత్రికేయులు, స్థానిక యువత, ఆటో డ్రైవర్లు, స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడం తో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోనూ ముందు వరుసలో ఉంటారని, ముఖ్యంగా రక్తదానం పై ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ముఖ్యంగా పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్ , అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి, ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, ఇ వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డి తో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గోన్నారు.

# పార్టీలకు అతీతంగా డివిజన్ల అభివృద్ధి

**4.07 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్**



**హన్మకొండ మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 57, 59 డివిజన్ల లో సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ నిర్మాణం తో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనులను చేస్తున్నామని ప్రతి డివిజన్ లో అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో డివిజన్ ల పర్యటన చేయనున్న తరుణంలో ప్రతి కాలనీల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# నగర రహదారుల సమాచార నమోదుకు అప్ రూపొందించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరం లోని రహదారుల సమాచార నమోదుకు అప్ రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి చెత్త వాహన కదలికల సమాచారాన్ని అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రంలో తెరల పైన చెత్త తరలింపు వాహనాల కదలికలను ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న పనితీరు జిపిఎస్ ట్రాకింగ్ తో పాటు నగరం లోని పలు పార్కింగ్ ప్రాంతాల ను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐసిసిసి కేంద్రం ద్వారా వచ్చిన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో రివిల్ చేయాలని పోతన నగర్ సెకండ్ ట్రాన్స్ఫర్ ఫర్ స్టేషన్ కు వాహనాలు ఏ విధంగా వెళుతున్నాయని వాల్ వీడియో లలో పరిశీలించారు. ఐసిసిసి కేంద్ర సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ వారు చేయాల్సిన పని విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. నగరం లోని అన్ని ప్రాంతాలకు వెంటనే రూట్ మ్యాప్ ను ఆప్టిమైజేషన్ (సమర్థవంతంగా) చేసుకుని పెట్టాలని ఇందుకోసం ప్రత్యేకంగా అప్లికేషన్(అప్) తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలని ఇందులో వాహనాల మరమ్మతులకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండాలని ఏ వాహనం ఎక్కడ ఆగిన వెంటనే అలర్ట్ (హెచ్చరిక) వచ్చే విధంగా ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, ఐ టి మేనేజర్ రమేష్, ఐసిసిసి ఇంచార్జి తేజస్వి, డిజిటల్ ఇంజనీర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి


**జిల్లా కలెక్టర్ తో సమావేశమైన వరంగల్ ఎంపీ**



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజా ప్రయోజన పనుల పై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న కీలక ప్రాజెక్టుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తో ఎంపీ సమగ్రంగా చర్చించారు. మామునూరు ఎయిర్‌పోర్టు విస్తరణకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన పీఎం మిత్ర నిధుల వినియోగం, ప్రాజెక్ట్ ముందడుగు విషయాలపై ఎంపీ వివరాలు కోరారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఎంపీ ఆదేశించారు. కాకతీయుల చారిత్రక వారసత్వ సంపద రక్షణ అభివృద్ధితో పాటు, జిల్లా పురావస్తు పరిశోధన-ప్రదర్శనశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ సూచించారు. వరంగల్ పర్యాటక రంగ విస్తరణ కోసం పలు ఆలయాలను ప్రసాద్ స్కీమ్ కింద అభివృద్ధి చేయడానికి కేంద్ర పర్యాటక శాఖతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా గురుకుల పాఠశాలల్లో చదువుతున్న ఆడపిల్లల ఆరోగ్యం, భద్రత అంశాల పై ఎంపీ దృష్టి సారించారు. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించే కార్యక్రమాలు, కౌన్సెలింగ్ తరచుగా నిర్వహించాలని సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్ ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

**ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌ను ఉపేక్షించేది లేదు.. వరంగల్ ట్రాఫిక్ సిఐ కే సుజాత**



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని పద్మావతి మహిళా కాలేజీలోని విద్యార్థులకు వరంగల్ ట్రాఫిక్ సిఐ కే సుజాత ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు, మైనర్లు వాహనాలు నడపరాదని వారికి వారి తల్లిదండ్రులు ఈ సందర్భంలోనైనా వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అంతేకాకుండా కళాశాలల్లోని విద్యార్థినిల పై ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే ఉపేక్షించకుండా ధైర్యంగా వారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారికి సీఐ సుజాత పిలుపునిచ్చారు. అలాగే మహిళా రక్షణకు షీ టీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థినిలు, పద్మావతి కాలేజీ ప్రిన్సిపల్, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

**చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**



**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మార్కెట్ యార్డ్ పరిధిలో ఈనెల 27 నుండి సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్ళు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా యాట గీతా తెలిపారు. పత్తి కొనుగోళ్ళకు మూడు పత్తి మిల్లులను సిసిఐ నోట్ పై చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో యాట గీత నర్సింహా విలేకరులతో మాట్లాడుతూ.. దళారీ వ్యవస్థను సమూలంగా నిర్మూలించి, రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్ పరిధిలోని తలకొండపల్లి శ్రీనివాస మురుగన్ ఇండస్ట్రీ, ఆమనగల్లు మండలం పోలేపల్లి అభిషేక్ కాటన్ మిల్స్, ఆకుతోట పల్లి ఎన్డిటి కాటన్ ఇండస్ట్రీకి పత్తి కొనుగోళ్లకు సీసీఐ అనుమతించినట్టు ఆమె వెల్లడించారు. పత్తి రైతులు ఈ విషయాన్ని గుర్తించాలని గీత నర్సింహా కోరారు. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110 (8 శాతం తేమ) గా ప్రభుత్వం నిర్ణయించిందని చైర్ పర్సన్ తెలిపారు. తేమ శాతం పెరిగినప్పుడు ధర తగ్గుతుందన్నారు. 9 తేమ శాతం ఉంటే రూ.8,028.90, 10 తేమ శాతం ఉంటే రూ.7,947.80, 11 తేమ శాతానికి రూ. 7,866.70, 12 తేమ శాతానికి రూ.7,785.60 సిసిఐ చెల్లిస్తుందని గీత నర్సింహా వెల్లడించారు.12 శాతానికి పైగా తేమ ఉంటే కొనుగోలు చేయరని పేర్కొన్నారు. రైతులు పత్తిని ఆరబెట్టి, చెత్త లేకుండా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని, ముందుగా కపాస్ కిసాన్ మొబైల్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ చేయడం వల్ల అమ్మకం సులభమవుతుందని తెలిపారు. ఈ సమయంలో ఇబ్బందులు ఎదురైతే మార్కెట్ కమిటీ కార్యాలయం , వ్యవసాయ అధికారుల సహాయం తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తలకొండ పల్లి పీఏసీఎస్ చైర్మన్ కేశవ రెడ్డి, డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, రమేష్, నరేష్ నాయక్, జంగయ్య, యాదయ్య, సంపత్ కుమార్, శ్యామ్, సుందర్ రెడ్డి గారు, మహ్మద్ అజీమ్, వెంకట్ రెడ్డి, రవీందర్, అంజయ్య, పాండు రంగయ్య ఉన్నారు.

# బస్సు దుర్గటన చాలా బాధాకరం

**తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, మహా:** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల జాతీయ మాజీ ఓబీసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మందికి పైగా సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

**పశువైద్యాధికారి డాక్టర్ అహ్మద్**



**మొయినాబాద్ మహా:** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మొయినాబాద్ పశువైద్యాధికారి డాక్టర్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిల్కూర్, పెద్దమంగళారం గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సుమారు 656 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గాలికుంటు వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, నోటిలో, కాళ్లల్లో పుండ్లు వచ్చి నడవలేకపోవడం వలన పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. రైతులందరూ పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది ప్రసన్న కుమార్, భీంరావ్, ఘోరేమియా పాల్గొన్నారు.

# దీనులను కాపాడేందుకే ప్రభుత్వాలు ఉండాలి



**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, మహా:** విధి వంచితులను, దీనులను కాపాడేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని అందుకే వారి కష్టాన్ని గుర్తించి వారు పడుతున్న ఇబ్బందులకు పరిష్కార మార్గాన్ని అన్వేషించి వికలాంగుల గుర్తింపు కార్డు కోసం సదరం విభాగాన్ని తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదరం (యుడిఐడి) శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో గొప్పగా ప్రారంభించారు. సదరం కార్యాలయం శాశ్వతంగా ఇక్కడే ఏర్పాటు చేయడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని ఎమ్మెల్యే అన్నారు. మనిషిలో అన్ని అవయవాలు ఉన్న వ్యక్తికి సాయం చేయడం వేరు అవయవలోపం ఉన్నవారికి దివ్యాంగులను సాయం చేయడం వేరని వీరికి సాయం చేస్తే ఆ భగవంతుడికి నేరుగా సాయం చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని శంకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరంలో తప్ప ఈ సేవలు ఎక్కడ లభించవని ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల కోసం సదరం క్యాంపు ఇక్కడే ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, సెర్ప్ అధికారి దివ్య, స్థానిక వైద్యశాఖ అధికారులకు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. వికలాంగులు తమ వికలాంగుల సర్టిఫికెట్ల గుర్తింపు కోసం ఎంతో విఆర్ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ వెళ్లి ఆర్థికంగా నష్టపోయే వారిని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు.

**గత ప్రభుత్వ తీరుపై విమర్శలు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు గుప్పించారు. పట్టణంలో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయకుండా పేరుకే గొప్పలు చెప్పుకొని పోయారని ఆ తర్వాత కాంట్రాక్టర్ కు చిల్లి గవ్వ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో కష్టపడి వాటిని నిధులు సమకూర్చి ఆసుపత్రికి పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నారు. గొప్పలు చెప్పుకున్న సత్య హరిశ్చంద్రులు, మహనీయులు కొందరు వారి స్వార్థం కోసం ఆలోచించారే తప్ప ఆసుపత్రి నిర్మాణం కోసం గత పాలకులు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు.

**ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి..**

వికలాంగుల కోసం డిసేబిలిటీ గుర్తింపు కార్డు కావాలనుకున్నవారు ఆన్లైన్లో తమ పేరు పూర్తి చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. సదరం క్యాంపులను అవసరమైన మేరకు వికలాంగులకు అందుబాటులో సేవలు ఉండే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఇక వికలాంగులకు ఇలాంటి అవస్థలు గుర్తింపు కోసం ఉండవని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి గొప్పదని రాష్ట్రస్థాయిలోనే ఇక్కడ ఏర్పాటు చేయడం ఆయన పట్టుదలకు శ్రమకు నిదర్శనమని శ్రీలత కొనియాడారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే వాటిని పరిశీలించి షాద్ నగర్ సెంటర్ కు స్లాట్ బుక్ అవుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే గుర్తింపు కార్డులు జారీ జరుగుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు**

నియోజకవర్గంలోని వికలాంగులకు ప్రత్యేకంగా సదర్ క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వైద్య ఆరోగ్యశాఖ తరఫున డిప్యూటీ వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు. ఇంత తొందరగా ఈ సదరం క్యాంపును ఇక్కడ ఏర్పాటు చేసి వికలాంగులకు అందుబాటులో ఉంచడంతో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ తరఫున కూడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె అన్నారు.

**మా ఎమ్మెల్యే చేతలమనిషి**

మా ఎమ్మెల్యే శంకర్ చేతల మనిషి అని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పాలన అందించడంలో సిద్ధహస్తులని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కొనియాడారు. సభలో ఎమ్మెల్యే కృషి పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎవరు అడగకపోయినా ఆయన సొంతంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి ఎంతో మొండిపట్టుగా వ్యవహరించి ఈరోజు సదరం క్యాంపు శాశ్వతంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. ప్రజాసేవకు పూర్తిగా అంకితమైన నాయకుల్లో వీర్లపల్లి శంకర్ అగ్ర గన్యులని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సదరం ఇంచార్జ్ డాక్టర్ విష్ణువర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గంగ్రతి బాలరాజు గౌడ్, వెలుగు ఏపీఎం భగవంతు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీను నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, సయ్యద్ ఖదీర్ , నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ అఖిలేష్**

**రంగారెడ్డి జిల్లా మహా:** నేడు శనివారం ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ పరిధిలోని పరిసర ప్రాంతాలలో విద్యుత్ వినియోగదారులకు, అంతరాయం కలగనున్నదని, ఏఈ అఖిలేష్ తెలిపారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు, సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా ఎంబీఆర్ నగర్, ఆక్టోపస్ 11kv ఫీడర్ల పరిధిలోని, ఎంబీఆర్ నగర్, బృందావన్ కాలనీ, కేవీ తండా, వడ్డెర బస్తీ, సాగర్ రోడ్ , ఆక్టోపస్, ఎస్ఎస్జి, సిద్ధార్థ కాలేజ్, వినోబా నగర్, బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహం ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు.

## బస్సు ప్రమాదంలో మృత్యుంజయుడిగా మాడ్గులవాసి

**ఆమనగల్లు, మహా:** కర్నూల్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదానికి గురై అగ్నికి ఆహుతైన ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం చంద్రాయన్నపల్లికి చెందిన యువకుడు కదారి అశోక్ మృత్యుంజయుడుగా బయటపడ్డాడు.అనంతపురంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న ఆయన పండుగకు స్వగ్రామానికి వచ్చి విధులకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఇందులో అతడు ప్రాణాలు కాపాడుకున్నాడు.

# అయ్యప్ప స్వామి సేవలో ఎమ్మెల్యే రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** శ్రీ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఆలయ శిఖర, నూతన అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలోని చెరువు కట్ట కింద, శ్రీ గ్రామ సంరక్షణ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల పిలుపు మేరకు, ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే, అయ్యప్ప స్వామి హారతి కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ యొక్క అయ్యప్ప స్వామి ఆశీస్సులు పట్నం ప్రజలందరిపై ఉండాలి, భగవంతునికి సేవ చేయడం పూర్వ జన్మ సుకృతం అని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం ఏఎంసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, కాకుమాను సునీల్, చెన్నా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీ ఎన్నిక ప్రచారానికి ఎమ్మెల్యే నాయకులు



**ఆమనగల్లు, మహా:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లారు. అంతకుముందు ఆయన స్వగృహంలో ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించి తగు సూచనలు చేశారు. పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, శెట్టిపల్లి సత్యం, యాట నర్సింహా,విష్ణు, హన్మ వెళ్లారు.

## కోకపేటలో అసంపూర్ణంగా వదిలేసిన సిమెంట్ రోడ్డు ను పూర్తి చేయండి

నార్సింగి మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించిన బీజేపీ నాయకులు

**గండిపేట, మహా:** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ కోకపేట నాల్గవ వార్డు లోని పోచమ్మ బస్తీ లో కొత్త రోడ్డు వెయ్యటానికి కాంట్రాక్టర్ రోడ్డు పనులను ప్రారంభించి కంకర వేసి మధ్యలోనే ఆపివేయగా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటంతో శుక్రవారం నార్సింగి మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏం నాగేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి నార్సింగి మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందిస్తూ అసంపూర్ణంగా మధ్యలోనే ఆపివేసిన రోడ్డుని పూర్తిచేసేలా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి కాలనీవాసుల సమస్యను తీర్చాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి అంజన్ కుమార్, వై శ్రీధర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి, మద్దూరి అనిల్ సాయికిరణ్ కాలనీవాసులు, చెన్నయ్య, కుమ్మరి వెంకటేష్, హంసగోని కృష్ణ, గుంటి రాజు, గోంటికృష్ణ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో అయూబ్ కు బాధ్యతలు



**వరంగల్ మహా;** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు ప్రచార బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన తెలంగాణ పిసి సి మెంబర్ మొహమ్మద్ అయూబ్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్లో ప్రచార బాధ్యతలకై నియమించడం జరిగింది. నా పై విశ్వాసంతో ఈ నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇమ్రాన్ ప్రతాప్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నా వంతు కర్తవ్యాన్ని నేను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## గోమాత రక్షణ కోసం కృషి చేసే గో భక్తులపై దాడి జరగడం

# ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్ గౌడ్**



**ఆమనగల్లు, మహా:** గోవులను అక్రమంగా తరలించే వారిని పట్టుకుని, గోమాతను రక్షిస్తున్న గో భక్తులపై దాడి చేయడం హేహమైన చర్యని, ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆమనగల్ మండలం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకు క్షీణించిపోతున్నాయని దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణమని ఆరోపించారు. ప్రధానమైన హోం శాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, గన్ కల్చర్ రాష్ట్రవ్యాప్తంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రౌడీ షీటర్లు నేరుగా పోలీసులపైనే దాడులకు పాల్పడుతున్నారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత లోపించాయో అర్థమవుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎంఐఎం ఆగడాలు మితిమీరిపోతున్నాయని ప్రభుత్వ అండదండలతోనే హిందువులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. గో రక్షకుడైన సోనీ సింగ్ పై దాడికి పాల్పడిన ఇబ్రహీం అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు హిందూ దేవాలయాలపై మరోవైపు హిందువులపై దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఉదాసీన వైఖరితోనే రాష్ట్రంలో ఎంఐఎం ఆగడాలు పెట్రేగిపోతున్నాయని అన్నారు. గో రక్షకుని పై జరిగిన దాడిని ఖండిస్తూ శాంతియుతంగా డీజీపీని కలిసి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరేందుకు వెళ్లిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును అరెస్టు చేయడం దారుణం అన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు బిజెపి నేతలు తెలిపారు.



## పాత కారు.. కొత్త క్రేజ్.. 20 నిమిషాల్లో మొత్తం కొనేశారు!

భారత్‌లో పాతికేళ్ల ప్రయాణం సందర్భంగా స్కోడా ఆటో ఇండియా సరికొత్తగా 'ఆక్టేవియా ఆర్‌ఎస్' మోడల్‌ను తిరిగి తీసుకొచ్చింది. స్పోర్టీ డిజైన్, అధునాతన సాంకేతికత, ట్రాక్-బ్రెడ్ ఇంజనీరింగ్ అంశాల సమ్మేళనంగా రూపొందించారు. ఎక్స్‌షోరూం ధర రూ.49,99,000గా నిర్ణయించారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమైన తొలి 20 నిమిషాల్లో మొత్తం కార్లు అమ్ముడయ్యాయి. ఇది పరిమిత ఎడిషన్ కావడంతో కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయానికి ఉంచారు. డెలివరీలు నవంబర్ 6న ప్రారంభమవుతాయి. ఏరోడైనమిక్ లైన్స్, యాగ్రెసివ్ ఫ్రంట్ గ్రిల్, రెడ్ బ్రేక్ క్యాలిపర్స్, సిగ్నేచర్ ఆర్ బ్యాడ్జ్ ఇవన్నీ కలిసి మోడల్ లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి. ఇంటీరియర్‌లో స్పోర్ట్స్ సీట్స్, టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఇందులో 2.0-లీటర్ టీఎస్ఐ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ అమర్చబడి ఉంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 245బీహెచ్‌పీ పవర్, 370ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్‌కు 7-స్పీడ్ జీఎస్‌జీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ జత చేశారు. కేవలం 6.4 సెకన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవచ్చు. పది ఎయిర్‌బ్యాగ్‌లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 360 డిగ్రీల ఏరియా వ్యూ కెమెరా వంటి ఆధునిక భద్రతా ఫీచర్లున్నాయి. అయిదు అద్భుతమైన రంగుల్లో లభిస్తుంది. ఈ మోడల్‌కు నాలుగేళ్లు లేదా లక్ష కిలోమీటర్ల వారంటీ, నాలుగేళ్ల పాటు కాంప్లిమెంటరీ రోడ్-సైడ్ అసిస్టెన్స్ ఉంటాయి.




## అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం.. క్లెయిమ్ ప్రాసెస్ ఎలా?

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగుతుంటుంది. తాజాగా హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదబారిన పడడంతో మంటలు చెలరేగి కొందరు ప్యాసింజర్లు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టంతోపాటు ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదం ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణం ఏమిటనేది స్పష్టంగా వెల్లడికావాల్సి ఉంది. కాగా, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సంబంధీకుల ప్రాణనష్టాన్ని ఎవరూ పూడ్చలేరు. ప్రమాదంలో ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బీమా చేయించిన ఇతర విలువైన వస్తువుల నష్టాన్ని ఇన్సూరెన్స్ ద్వారా కొంత భర్తీ చేయవచ్చు. ఇలాంటి సందర్భంలో బీమా ఎలా క్లెయిమ్ చేయాలో నిపుణులు సూచిస్తున్నారు.

**ఫైర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం ఎలా బీమా కంపెనీకి సమాచారం అందించాలి:**

అగ్నిప్రమాదం జరిగిన వెంటనే బీమా ప్రొవైడర్‌కు సమాచారం ఇవ్వండి. అవసరమైతే, అత్యవసర ఖర్చుల కోసం ముందస్తు ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించండి. సంఘటన జరిగిన తేదీ, సమయం, స్థలం వంటి ముఖ్యమైన వివరాలను అందించడంతో పాటు.. ఎంత నష్టం జరిగిందో అంచనా వేయండి.

**నష్టాన్ని డాక్యుమెంట్ చేయండి:**

అగ్నిప్రమాదం జరిగిన తరువాత.. స్థలాన్ని శుభ్రపరచడానికి ముందు.. అక్కడ పరిసరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయండి. కాలిన వస్తువులను పారవేయకూడదు. బీమా కంపెనీ స్పందించడానికి ముందే రిపేర్ చేయడం వంటి చేయకూడదు.

**క్లెయిమ్ ఫైల్ చేయండి:**

ఫైర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో లేదా బీమా కంపెనీ కార్యాలయంలో సబ్మిట్ చేయండి. మీ ఫైర్ ఇన్సూరెన్స్ పాలసీ కాపీ, నష్టాన్ని తెలియజేసే ఫోటోలు, వీడియోలు, పాడైపోయిన వస్తువుల జాబితా వాటి విలువను తెలిపే రసీదులు లేదా ఇన్వాయిస్‌లు, అధికారిక నివేదిక వంటి అవసరమైన డాక్యుమెంట్స్ అందించాల్సి ఉంటుంది.

**కంపెనీకి సహకరించండి:**

ఇన్సూరెన్స్ కంపెనీ నష్టాన్ని అంచనా వేయడానికి ఒక వ్యక్తిని నియమించే అవకాశం ఉంటుంది. ఆ వ్యక్తికి సహకరించండి. తనకు అవసరమైన సమాచారం, పత్రాలను అందించాలి. నష్టపోయిన ఆస్తిని పరిశీలించడానికి అనుమతి ఇవ్వాలి.

**క్లెయిమ్ సెటిల్మెంట్:**

మీ క్లెయిమ్ ఆమోదం పొందిన తరువాత.. పాలసీ నిబంధనల ప్రకారం నష్టపరిహారం కంపెనీ చెల్లిస్తుంది. చెల్లింపు విధానం గురించి సంస్థ మీకు తెలియజేస్తుంది.

## ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారా?

### ఉచితంగా రూ.7 లక్షలు బీమా

అకాల మరణం.. ప్రతి ఉద్యోగి జీవితంలో అకస్మాత్తుగా ఎదురయ్యే ప్రమాదం. ఉద్యోగులు చనిపోతే ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వారికి ప్రత్యేక వెసులుబాట్లు ఉంటాయి కాబట్టి వారి కుటుంబం ఆర్థికంగా పెద్దగా ఇబ్బంది పడకపోవచ్చు. అదే చిన్న సంస్థలో తక్కువ జీతానికి పనిచేస్తూ ఇంటి ఖర్చులను నెట్టుకొస్తున్న వారి కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఆ సమయంలో ఉద్యోగి పోగుచేసుకున్న ఈపీఎఫ్‌తో పాటు మరొక కీలకమైన భద్రత తోడుగా ఉందని గుర్తుంచుకోవాలి. అదే ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ (EDLI). ఈపీఎఫ్ఓ ఆధ్వర్యంలో 1976లో ప్రారంభమైన ఈ పథకం ఉద్యోగుల కుటుంబాలకు ఒక నిర్దిష్ట మొత్తంలో బీమా ప్రయోజనాన్ని అందిస్తుంది. ఉద్యోగులకు ఆర్థిక భద్రతను అందించే ఈపీఎఫ్ఓ ఫ్రేమ్‌వర్క్‌లో ఇది కీలకంగా ఉంది. ఈడీఎల్ఐ అనేది ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO) సభ్యుల కోసం ఉద్దేశించిన బీమా పథకం. ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చే ఏ ఉద్యోగి అయినా సర్వీసులో ఉండగా మరణిస్తే వారి నామినీ లేదా చట్టపరమైన వారసులకు ఈ పథకం కింద ఏకమొత్తంలో బీమా మొత్తాన్ని చెల్లిస్తారు.

**ఈపీఎఫ్ ఉన్నా ఈడీఎల్ఐ అవసరం ఏమిటి?**

చాలా మందికి వచ్చే సందేహం ఇదే. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఈపీఎఫ్ ఖాతాలో ఉన్న మొత్తం, పెన్షన్ (EPS) అందుబాటులో ఉంటాయి.




అయితే ఈడీఎల్ఐ వీటి కంటే భిన్నంగా పనిచేస్తుంది. ఈపీఎఫ్ అనేది ఉద్యోగి దాచుకున్న పొదుపు. కాగా, ఈడీఎల్ఐ అనేది బీమా. ఇది తక్షణమే బాధిత కుటుంబానికి ఏకమొత్తంలో ద్రవ్య సహాయాన్ని అందించి, ఆర్థిక భరోసాను కల్పిస్తుంది. ఈడీఎల్ఐ ప్రీమియాన్ని పూర్తిగా కంపెనీయే భరిస్తుంది. ఉద్యోగి వేతనంలో ఎలాంటి కోత లేకుండా ఉచితంగా ఈ బీమా కవరేజీని పొందవచ్చు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వ్యక్తి ఈపీఎఫ్ బ్యాలెన్స్ తక్కువగా ఉన్నప్పటికీ ఈడీఎల్ఐ కింద రూ.7 లక్షల వరకు బీమా కవరేజీకి అర్హత పొందుతాడు. అంటే ఈపీఎఫ్ పొదుపుతో సంబంధం లేకుండా బీమా భద్రత లభిస్తుంది.

**అర్హత ప్రమాణాలు**

20 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు ఈపీఎఫ్ చట్టం కింద నమోదు చేసుకోవాలి. ఈపీఎఫ్‌కు అర్హత ఉన్న ప్రతి ఉద్యోగికి ఈడీఎల్ఐ కవరేజీ ఆటోమేటిక్‌గా వర్తిస్తుంది. ఈ పథకం ఉద్యోగంలో ఉన్నప్పుడు సంభవించే సహజ మరణం, ప్రమాదం లేదా అనారోగ్యంతో మరణించినా కవరేజీ లభిస్తుంది. ఈపీఎఫ్‌కు ఉన్న నామినీలే దీనికి వర్తిస్తారు.

**చెల్లింపులు, బోనస్, లెక్కింపు విధానం**

ఈడీఎల్ఐ కింద చెల్లించే మొత్తం గరిష్టంగా రూ.7 లక్షలకు పరిమితం చేశారు. ఈ మొత్తాన్ని లెక్కించే విధానంలో బోనస్ ఒక కీలక పాత్ర పోషిస్తుంది. మరణించిన ఉద్యోగి కుటుంబానికి స్థిర బోనస్ కింద రూ.2.5 లక్షలు చెల్లిస్తారు. ఈడీఎల్ఐ ప్రయోజనాన్ని కింది విధంగా లెక్కిస్తారు.

**చెల్లింపు మొత్తం = (30 × ఉద్యోగి సగటు నెలవారీ వేతనం) + బోనస్**

సగటు నెలవారీ వేతనం కింద మరణానికి ముందు 12 నెలల్లో ఉద్యోగి తీసుకున్న వేతనాన్ని లెక్కిస్తారు. ఈడీఎల్ఐ లెక్కల ప్రకారం ఈ వేతనాన్ని రూ.15,000కు పరిమితం చేశారు.

**బోనస్.. రూ.2,50,000 స్థిరం.**


(30*రూ.15,000) + రూ.2,50,000(బోనస్) = రూ.4,50,000 + రూ.2,50,000 = గరిష్టంగా రూ.7 లక్షలు. ఉద్యోగి జీతం రూ.15,000 కంటే తక్కువగా ఉన్నప్పటికీ కనీసం రూ.2.5 లక్షల హామీ చెల్లింపు లభిస్తుంది.


**ఎలా విత్‌డ్రా చేసుకోవాలి?**

ఉద్యోగి మరణించిన సందర్భంలో నామినీ లేదా చట్టపరమైన వారసులు ఈ ప్రయోజనాలను క్లెయిమ్ చేయవచ్చు. ఫారం 5 IFను పూర్తి చేసి అవసరమైన డాక్యుమెంట్లతో పాటు ప్రాంతీయ ఈపీఎఫ్ కార్యాలయంలో సమర్పించాలి. ఖాతాదారుడి మరణ ధ్రువీకరణ పత్రం, గార్డియన్షిప్ పత్రం (వర్తిస్తే), క్యాన్సల్ చెక్ జతచేయాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత క్లెయిమ్‌ను 30 రోజులలోపు పరిష్కరించాల్సి ఉంటుంది. ఆలస్యం అయితే 12% వార్షిక వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## పంక్చర్ షీల్డ్ ప్యాడ్.. టైరు చాలా సేఫ్!

ప్రస్తుతం ట్యూబ్ టైర్ల నుంచి ట్యూబ్‌లెస్ టైర్ల వరకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఫంక్చర్ నుంచి కాపాడే పంక్చర్ షీల్డ్ ప్యాడ్ అనేది తెరమీదకు వచ్చింది. ఇదెలా పనిచేస్తుంది?, దీనివల్ల ఉపయోగాలేమిటి అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. పంక్చర్ షీల్డ్ ప్యాడ్.. టైర్లలో ఉపయోగించడం వల్ల, పంక్చర్‌ను తక్షణమే మూసివేయడం మాత్రమే కాకుండా.. ఎయిర్ లీక్ వంటి వాటిని కూడా ఆపుతుంది. దీనిని టైర్లలో ఫిక్స్ చేయడం కూడా చాలా సులభం. దీనికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో గమనిస్తే.. టైరు మధ్యలో క్లీన్ చేసుకుని, పంక్చర్ షీల్డ్ ప్యాడ్ అమర్చడం కనిపిస్తుంది. ఆ తరువాత అల్లాయ్ వీల్‌కు ఫిక్స్ చేశారు. ఇలా చేసిన తరువాత ఒక స్క్రూను టైరులో దింపి టెస్ట్ చేస్తారు. కానీ టైరుకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఆ తరువాత కారుకు టైరును ఫిక్స్ చేస్తారు. ఇలా చేయడం వల్ల ఇది ఎక్కువ రోజులు మన్నికగా ఉంటుందని, సురక్షితమైన డ్రైవ్ అందిస్తుందని తెలుస్తోంది.

**ట్యూబ్ టైర్స్ vs ట్యూబ్‌లెస్ టైర్స్**

ఇక ట్యూబ్ టైర్లు.. ట్యూబ్‌లెస్ టైర్ల విషయానికి వస్తే, ఈ రెండింటినీ వాహనాల్లోనే ఉపయోగించినప్పటికీ.. కొన్ని తేడాలు గమనించవచ్చు. ట్యూబ్ టైర్.. రబ్బర్ ట్యూబ్ కలిగి ఉంటుంది. ఈ ట్యూబ్‌లోనే గాలి నింపుతారు. అయితే ట్యూబ్‌లెస్ టైర్లలో ట్యూబ్ ఉండదు. పైగా దీనిని అల్లాయ్ వీల్‌కు ఫిక్స్ చేసి.. గాలిని నింపుతారు. ట్యూబ్ టైరు పంక్చర్ అయినప్పుడు.. టైరులోని గాలి మొత్తం బయటకు వచ్చేస్తుంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అయితే ట్యూబ్‌లెస్ టైర్లలో మాత్రమే ఇలా జరగదు. గాలి నెమ్మదిగా బయటకు వస్తుంది. వాహనాన్ని సేఫ్‌గా ఆపడానికి సమయం లభిస్తుంది.

## బంగారం ధర 2026లో కొత్త రికార్డులు సృష్టిస్తుందా?





ఆర్థిక భద్రతకు ప్రతీకగా పరిగణించే బంగారం ఇటీవల ధరల పెరుగుదలతో భారత మార్కెట్లో మళ్లీ ప్రధాన చర్చనీయాంశంగా మారింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (MCX)లో ఇప్పటికే బంగారం ధర 10 గ్రాములకు రూ.1.2 లక్షల మార్కును దాటింది.ఇప్పుడు అందరి దృష్టి వచ్చే 2026 సంవత్సరంలో బంగారం ధర ఎలా ఉంటుందా అన్నదాని వైపు మళ్లింది. 2026లో "ఆర్థిక అల్లకల్లోలం" రాబోతుందని ప్రపంచ ప్రసిద్ధ బల్గేరియన్ జ్యోతిషురాలు బాబా వంగా గతంలో చెప్పిన జోస్యం మళ్లీ వార్తల్లోకి వచ్చింది.

**ప్రపంచ పరిస్థితుల ప్రభావం**

నిపుణుల ప్రకారం, బంగారం పెరుగుదల వెనుక ప్రధాన కారణాలు ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతుండటం, ద్రవ్యోల్బణ భయాలు, కరెన్సీ అస్థిరత, ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించడం. ఈ అంశాలు పెట్టుబడిదారులను సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంవైపు నెడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

**2026 అంచనాలు**

చరిత్రాత్మకంగా సంక్షోభ సమయాల్లో బంగారం ధరలు 20-50 శాతం వరకు పెరిగిన సందర్భాలు ఉన్నాయి. విశ్లేషకుల అంచనాల ప్రకారం, 2026లో ప్రపంచ ఆర్థిక అస్థిరత కొనసాగితే, బంగారం ధరలు 25-40 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీపావళి (అక్టోబర్-నవంబర్) 2026 నాటికి భారత దేశంలో 10 గ్రాముల బంగారం ధర రూ.1.62 లక్షల నుంచి రూ.1.82 లక్షల మధ్య ఉండవచ్చని అంచనా.



## నార్త్ అమెరికాలో అత్యంత ఎత్తయిన శ్రీరాముడు

ఇటీవలి కాలంలో భారతీయ సంప్రదాయాలు విశ్వవ్యాప్తం అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా హైందవ పురాణాలకు, దేవుళ్లు దేవతలకు గతంలో ఎన్నడూ లేనంత గుర్తింపు లభిస్తోంది. దీంతో విదేశాలలో పలు చోట్ల హిందూ దేవుళ్ల ఆలయాలు, విగ్రహాలు ఏర్పాటవుతున్నాయి. అదే క్రమంలో కెనడాలోని మిస్సిసాగాలో 51 అడుగుల ఎత్తైన రాముని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, ఇది ఉత్తర అమెరికా ప్రాంతంలోనే అత్యంత ఎత్తైన నిర్మాణంగా నిలిచింది. ఢిల్లీ, గుర్గావ్‌కు చెందిన ప్రఖ్యాత కళాకారుడు నరేష్ కుమార్ కుమావత్ మనేసర్‌లోని మాటు రామ్ ఆర్ట్ సెంటర్‌లో చెక్కిన ఈ విగ్రహాన్ని పలు భాగాలుగా కెనడాకు తరలించారు. తరువాత దీనిని అమెరికా నుంచి వచ్చిన ఇంజనీర్ల బృందం ఒకటే మూర్తిగా మలచింది. ఈ నిర్మాణం విమానాల తయారీలో తరచుగా ఉపయోగించే ఫైబర్‌గ్లాస్ స్టీల్‌తో తయారు చేయడం విశేషం. ఇటీవలే జరిగిన ఈ శ్రీరాముని విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమ్యూనిటీ సభ్యులు మాత్రమే కాకుండా దాని సాంస్కృతిక ప్రాముఖ్యత కారణంగా భిన్న రంగాల ప్రముఖులు కూడా హాజరయ్యారు. రాజకీయ నాయకులలో, మహిళా లింగ సమానత్వ మంత్రి రీచర్ వాల్డెజ్, ట్రెజరీ బోర్డు అధ్యక్షుడు షఫ్కత్ అలీ అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మణీందర్ సిద్ధూ కూడా హాజరయ్యారు. విగ్రహం ఏర్పాటు చేసిన హిందూ హెరిటేజ్ సెంటర్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ, శ్రీరాముని కొలువుదీర్చడం వల్ల ఉత్తర అమెరికా అంతటా సందర్శకులకు ఆసక్తి పెరుగుతుందని గుర్తించామన్నారు. న్యూయార్క్ న్యూజెర్సీ ల నుంచి కూడా చాలా మంది భక్తులు వస్తున్నారన్నారు. ప్రజలు ఆలయాన్ని సందర్శించడంతో పాటు కెనడాలోనే ఎత్తైన శ్రీరామ విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉత్తర అమెరికాలో అతిపెద్ద శ్రీరామ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం 'చాలా గర్వించదగ్గ విషయం' అని సిద్ధూ అన్నారు. ఈ మూర్తిని ఏర్పాటు చేయడం కేవలం గర్వకారణం కాదు. ఇది సమాజానికి ఒక ఆధ్యాత్మిక బహుమతి, ధర్మం ఎల్లప్పుడూ మన మార్గాన్ని నడిపించాలని గుర్తు చేస్తుంది' అని కేంద్రం వ్యవస్థాపకుడు ప్రధాన పూజారి ఆచార్య సురీందర్ శర్మ శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహకుడు కుషాగర్ శర్మ మాట్లాడుతూ, '10,000 మందికి పైగా ప్రజలు భక్తి ఐక్యత కలిసి శ్రీరాముని 51 అడుగుల ఎతైతేన మూర్తిని ఆవిష్కరించింది' అని అన్నారు. 'ఇది కేవలం మన విశ్వాసానికి ఒక వేడుక మాత్రమే కాదు, సాంస్కృతిక సామరస్యం ఆధ్యాత్మిక వారసత్వానికి విలువనిచ్చే కెనడియన్లందరికీ గర్వకారణమైన క్షణం' అని అన్నారు. మిస్సిసాగాలోని టొరంటో పియర్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యే విమానాలు దిగేటప్పుడు ఆలయం మీదుగా తక్కువ ఎత్తులో ప్రయాణిస్తాయని చెప్పారు. అలాగే ఈ అత్యంత ఎత్తైన రాముడి విగ్రహం త్వరలో ప్రయాణీకులను స్వాగతించే మొదటి ప్రదేశాలలో ఒకటిగా మారనుందని ఆయన పేర్కొన్నారు.

## ఆదర్శాలతో అవతరించి...ఎన్నో విజయాలు సాధించి!

రెండవ ప్రపంచ యుద్ధం వల్ల ప్రపంచం తీవ్ర అశాంతిని అనుభవించింది. దీంతో శాశ్వతమైన శాంతి కోసం ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించుకుని, 1945 అక్టోబర్ 24న 51 దేశాలు కలిసి 'ఐక్యరాజ్యసమితి చార్టర్' ను అమల్లోకి తెచ్చాయి. ఆ తరువాత అనేక దేశాలు ఐక్యరాజ్య సమితిలో చేరాయి. అంతర్జాతీయ శాంతిని కాపాడడం, దేశాల మధ్య స్నేహ పూర్వక సంబంధాలను పెంపొందిస్తూ, అంతర్జాతీయ సహకారాన్ని సాధించడం, మానవ హక్కులను పరిరక్షించడం, సుస్థిరాభివృద్ధిని సాధించడం, యుద్ధాలను నివారించడం ఐక్యరాజ్యసమితి (యూఎన్ఓ) ప్రధాన లక్ష్యాలుగా చెప్పవచ్చు. యుద్ధాలు, అంతర్గత ఘర్షణలు చోటు చేసుకున్న ప్రాంతాల్లో ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపన కోసం బలగాలను పంపి, వివాదాలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఉదాహరణకు, కొరియా, కాంగో, లెబనాన్, సూడాన్, సిరియా వంటి దేశాల్లో ఐక్యరాజ్యసమితి బలగాలు శాంతిస్థాపనకు ఎంతగానో కృషి చేశాయి. 1948లో 'మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన' ను ఆమోదించడం ఈ సంస్థ గొప్ప విజయంగా చెప్పవచ్చు. అదేవిధంగా, 'ప్యారిస్ ఒప్పందం', 'క్యోటో ఒప్పందం' వంటి వాతావరణ మార్పుల నియంత్రణ కోసం చేపట్టిన కార్యక్రమాలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో విజయవంతమయ్యాయి. కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, జీవవైవిధ్యం పరిరక్షణ వంటి అనేక అంశాల్లో అంతర్జాతీయ చర్చలకు ఐక్యరాజ్యసమితి ఒక వేదికగా మారింది.

యూఎన్‌డీపీ, యునెస్కో, యునిసెఫ్ వంటి ఉప సంస్థల ద్వారా, పేదరిక నిర్మూలన, విద్యా విస్తరణ, ఆరోగ్య సంరక్షణలో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా పోలియో, మలేరియా, టీబీ వంటి వ్యాధుల నిర్మూలనలో యూఎన్ఓ విజయవంతమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందించడం ద్వారా ప్రపంచంలో సమానాభివృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం యూఎన్ఓ కృషి చేస్తోంది. 'సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్' (ఎస్‌డీజీల) ద్వారా 2030 నాటికి ప్రపంచ అభివృద్ధికి లక్ష్యాలను నిర్ధారించింది. శరణార్థుల సమస్యలపై మరింత దృష్టి పెట్టింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా సాధికారత, సమాన హక్కులు, విద్య, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం ప్రత్యేక లక్ష్యంగా గుర్తించి ఆ దిశలో కృషి చేసింది. దేశాల మధ్య అణు ఆయుధాల పరిమితులు, అణుసమర పరికరాల నియంత్రణలో ఐక్యరాజ్యసమితి కీలక పాలకురాలిగా నిలిచింది. ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా కోట్లాది ప్రజలకు ఆహారం అందిస్తోంది.



# వారానికి రూ.3 కోట్లట.. ఇప్పుడు గోవాలోనూ..!

బిగ్ బ్రదర్ అనే షో పేరు ఇప్పుడు ఎంత మందికి గుర్తు ఉంటుందో కానీ బాలీవుడ్ సీనియర్ నటి శిల్పాశెట్టికి మాత్రం జీవితాంతం గుర్తుండిపోతుంది. అప్పటి దాకా పడుతూ లేస్తూ వచ్చిన ఆమె సినీ కెరీర్‌ను ఆ ఇంటర్నేషనల్ షో ఒక్క చేత్తో ఆకాశానికి ఎత్తేసింది మరి. మరోచేత్తో మన మన దేశంలో జాతీయ స్థాయిలోనూ, పలు ప్రాంతీయ భాషల్లోకి సైతం బిగ్ బాస్ షోలను తెచ్చేసింది.

ఆ క్రేజ్ తో కొంత కాలం పాటు సినిమాలను ఒక ఊపు ఊపిన శిల్పాశెట్టి.. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే తెలివిడి బాగా కలిగిన సెలబ్రిటీ. అందుకే సినిమా గ్లామర్‌ని పాప్యులారిటీని బాగానే ఉపయోగించుకుంటూ విభిన్న రంగాల్లోకి ప్రవేశించింది. యోగా వీడియోలు, క్రీడా ఫ్రాంచైజీలు, రెస్టారెంట్లు ఇలా కాదేదీ సంపాదనకు అనర్హం అన్నట్టుగా ఆమె దూసుకుపోతోంది. బహుశా బాలీవుడ్ సీనియర్ నటీమణుల్లో ఇన్ని వ్యాపారాల్లో రాణిస్తున్న మరొక నటి లేదని చెప్పొచ్చు. అదే క్రమంలో భర్తతో కలిసి స్కామ్స్‌లో ఇరుక్కోవడం, పోలీసు కేసుల్ని ఎదుర్కోవడం అయినా చలించకుండా ముందుకే అడుగేయడం కూడా ఆమెకు మాత్రమే సాధ్యమైంది.

ఈ నేపథ్యంలో తాజాగా శిల్పాశెట్టి తన కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. గోవాలో బాస్టియన్ కొత్త అవుట్‌లెట్‌ను శిల్పా శెట్టి ఏర్పాటు చేస్తోంది. ఈ విజయవంతమైన వ్యాపారవేత్త కూడా అయిన 'సుఖీ' నటి గోవాలోని తన ప్రసిద్ధ రెస్టారెంట్ చైన్ బాస్టియన్ కొత్త అవుట్‌లెట్ కోసం గత శుక్రవారం ప్రారంభోత్సవ పూజ నిర్వహించింది. ఈ ఫొటోలను తన ఇన్‌స్టాలోని స్టోరీస్‌లో పోస్ట్ చేసింది. పూజ సందర్భంగా తెల్లటి ముద్రిత సల్వార్ కమీజ్ ధరించిన ఈ 'ధడ్కన్' నటి ఓ యజ్ఞం చేస్తున్నట్లు కనిపించింది.

ఇప్పటికే ముంబైలోని జుహులో బాస్టియన్ పేరిట ఒక రెస్టారెంట్‌ను ఆమె విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ రెస్టారెంట్ గత కొంత కాలంగా విజయవంతంగా నడుస్తోంది. ఇది వారం రోజుల్లోనే ఏకంగా రూ.2 నుంచి రూ.3కోట్ల ఆదాయం అర్జిస్తుందని అంటూ గతంలో సెలబ్రిటీల వ్యాపారాలపై మాట్లాడిన సందర్భంగా ప్రముఖ రచయిత్రి కాలమిస్ట్ శోభాడే వెల్లడించారు. అయితే అనూహ్యంగా గత సెప్టెంబర్‌లో, ముంబై, బాస్టియన్‌లోని శిల్పా ఐకానిక్ బాంద్రా రెస్టారెంట్ మూసివేయనున్నట్టు కొన్ని ఊహాగానాలు వచ్చాయి. తరువాత వారు బాస్టియన్‌ను అమ్మకై అనే దక్షిణ భారత రెస్టారెంట్‌గా మారుస్తున్నారని కూడా వార్తలు వినిపించాయి. అయితే ఆ తర్వాత శిల్ప సోషల్ మీడియా ద్వారా 'లేదు, నేను బాస్టియన్‌ను మూసివేయడం లేదని హామీ ఇస్తున్నాను.' అంటూ స్పష్టం చేసింది. ఇప్పుడు గోవాకు సైతం తమ రెస్టారెంట్‌ను విస్తరించడం ద్వారా అన్ని ఊహాగానాలకూ ఆమె చెక్ పెట్టింది.



## శ్రీనువైట్ల కొత్త సినిమా

ఈ మధ్యకాలంలో శ్రీను వైట్లకు సరైన హిట్ అయితే లేదు. ఆయన దర్శకత్వం వహించిన చివరి చిత్రం 'విశ్వం' (2024) బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడింది. దీంతో ఆయన కాస్త సమయం తీసుకొని.. ఇప్పుడు మరో కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాలో శర్వా హీరోగా నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ శర్వాకి శ్రీను వైట్ల కథ వినిపించారట. శ్రీను వైట్ల మార్క్‌తో సాగే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా కథ శర్వానంద్‌కు నచ్చిందని సమాచారం. దీంతో ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట శర్వా. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని భోగట్టా. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమా నిర్మించనున్నారని, త్వరలోనే ఈ సినిమా గురించిన అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. మరోవైపు ప్రస్తుతం 'భోగి', 'బైకర్' సినిమాల చిత్రీకరణలతో శర్వానంద్ బిజీగా ఉన్నారు. అలాగే శర్వానంద్ హీరోగా నటించిన కంప్లీట్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్‌కు ముస్తాబవుతోంది.



# పెళ్లి పనుల్లో బిజీగా కొత్త జంట..

అక్టోబర్ చివరకొచ్చేసింది. ఈ కొద్దిరోజుల్లోనే టాలీవుడ్‌లో పలు శుభకార్యాలు జరగబోతున్నాయి. అల్లు శిరీష్ నిశ్చితార్థం ఈనెల చివర్లో ఉండగా, నారా రోహిత్‌శిరీష పెళ్లి కూడా రాబోయే కొన్నిరోజుల్లోనే జరగనుంది. మరోవైపు ఫేమస్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కూడా ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఇప్పుడు పెళ్లి పనులు మొదలైపోయాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'నాటు నాటు' పాటతో ఆస్కార్ వరకు వెళ్లిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్.. రెండు నెలల క్రితం అంటే ఆగస్టులో హరిణ్య అనే అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ముందుగా ఎలాంటి ప్రకటన ఇవ్వకుండా ఎంగేజ్‌మెంట్ జరిగిన తర్వాత ఫొటోలు పోస్ట్ చేసి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈనెల మొదట్లో రాహుల్, హరిణ్య కలిసి బ్యాచిలర్ పార్టీ లాంటిది సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ ఫొటోలు కొన్ని వైరల్ అయ్యాయి కూడా. ఇప్పుడు హరిణ్య స్వయంగా తమ పెళ్లిపనులు మొదలయ్యాయని ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. లగ్నపత్రిక కార్యక్రమం జరిగిందని చెబుతూ మూడు ఫొటోలని పోస్ట్ చేసింది. ఇందులో రాహుల్, హరిణ్య జంట చూడముచ్చటగా కనిపించింది. రాహుల్‌లానే హరిణ్య కూడా ఇండస్ట్రీకి చెందిన అమ్మాయే. బిగ్‌బాస్ షోలో రాహుల్ పాల్గొన్నప్పుడే వీళ్లిద్దరికీ పరిచయం ఏర్పడిందట. అప్పటినుంచి ప్రేమలో ఉన్న ఈ జంట.. ఆగస్టులో నిశ్చితార్థం చేసుకున్నారు. మరికొన్నిరోజుల్లో కొత్త జీవితం ప్రారంభించబోతున్నారు.

రాహుల్ సిప్లిగంజ్ విషయానికొస్తే.. హైదరాబాద్ ఓల్డ్ సిటీ కుర్రాడు. మాస్ సాంగ్స్ పాడి గుర్తింపు తెచ్చుకున్నాడు. 'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మోలే ఉన్నదిరా పోరి' లాంటి సినిమా పాటలు ఇతడి పాడాడు. బోనాలు, వినాయక చవితి ఆల్బమ్ సాంగ్స్‌లోనూ అప్పుడప్పుడు కనిపిస్తుంటాడు. 'ఆర్ఆర్ఆర్'కి ఆస్కార్ అందించిన నాటు నాటు పాటలోనూ ఓ గొంతు ఇతడిదే.




# చిన్నప్పటి నుంచి నాకో చెడ్డ అలవాటు..

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం స్పిరిట్. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ చిత్రాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు వంగా. తన సినిమాతో ఇండస్ట్రీలో ప్రకంపనలు సృష్టించే ఈ డైరెక్టర్ ఈసారి ప్రభాస్‌తో ఏం మ్యాజిక్ చేయబోతున్నాడో అని అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో నిన్న (అక్టోబర్ 23న) ప్రభాస్ బర్త్‌డేను పురస్కరించుకుని ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు.

**ఆడియో గ్లింప్స్**

గురువారం రాత్రి 11 గంటలకు 'సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిలిం స్పిరిట్' అంటూ 1.31 నిమిషాల ఆడియో గ్లింప్స్ వదిలారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో ఐపీఎస్ అధికారి ప్రభాస్ గురించి ప్రకాశ్‌రాజ్ ఇలా అంటాడు. వీడి గురించి విన్నాను.. యూనిఫామ్ ఉన్నా, లేకపోయినా ప్రవర్తనలో తేడా ఉండదని! ఖైదీ యూనిఫాంలో ఎలా ప్రవర్తిస్తాడో చూద్దాం!

**ప్రభాస్ డైలాగ్**

వీడి బట్టలూడదీసి మెడికల్ టెస్ట్‌కు పంపించండి అంటాడు. అందుకు ప్రభాస్.. మిస్టర్ సూపరింటెండెంట్, నాకు చిన్నప్పటినుంచి ఒక చెడ్డ అలవాటుంది.. అని సగం చెప్పడంతోనే గ్లింప్స్ వీడియో పూర్తయింది. ప్రభాస్‌ను ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తూ టైటిల్ కార్డ్ వేయడం విశేషం! గ్లింప్సే ఈ రేంజ్‌లో ఉంటే టీజర్, ట్రైలర్ ఇంకెలా ఉంటుందో అని అభిమానులు ఎగ్జయిట్ అవుతున్నారు. ఇక ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా వివేక్ ఒబెరాయ్, కాంచన, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హర్షవర్ధన్ రాణె సంగీతం అందిస్తున్నాడు. స్పిరిట్ వచ్చే ఏడాది రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

# వెల్‌కమ్ వెంకీ

'వెల్‌కమ్ వెంకీ... మై బ్రదర్!' అంటూ వెంకటేశ్‌ని ఆప్యాయంగా సెట్స్‌కి ఆహ్వానించారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ట్యాగ్‌లైన్. ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, కేథరిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హీరో వెంకటేశ్ కీలక పాత్ర పోషించనున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్‌లో జాయిన్ అయ్యారు వెంకటేశ్. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించి, ఓ వీడియోను విడుదల చేసింది. 'వెల్‌కమ్ వెంకీ... మై బ్రదర్...' అంటూ చిరంజీవి ఆప్యాయంగా వెంకటేశ్‌ని పిలవగా, 'చిరు సార్... మై బాస్...' అంటూ చిరంజీవిని హత్తుకున్నారు వెంకటేశ్. ''ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. వినోదం, భావోద్వేగాలు, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సినిమా సంక్రాంతికి పర్ఫెక్ట్ ట్రీట్. చిరంజీవి - వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం ఫ్యాన్స్‌కి డబుల్ ఫెస్టివల్. ఈ సినిమాలో వెంకటేశ్ లెంగ్తీ, క్రూషియల్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో చిరంజీవి-వెంకటేశ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాం'' అని చిత్రబృందం తెలిపింది. కాగా.. ఈ సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది.





# హీరోగా లోకేశ్..

## అందులో ప్రత్యేక శిక్షణ!

సూపర్ హిట్ చిత్రాలకు కేరాఫ్‌గా మారాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్ (Lokesh Kanagaraj). కార్తీతో ఖైదీ, విజయ్‌తో మాస్టర్, లియో, కమల్ హాసన్‌తో విక్రమ్, రజనీకాంత్‌తో కూలీ వంటి భారీ చిత్రాలను తెరకెక్కించారు. అయితే కూలీ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించకపోవడంతో ఈయన ట్రోలింగ్‌కు గురయ్యారు. ఇకపోతే కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి నటించనున్న చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. అయితే అది నిజం కాదన్నది తాజా సమాచారం. ఇక కార్తీ హీరోగా తెరకెక్కనున్న ఖైదీ - 2 చిత్రం ఎప్పుడు ప్రారంభం అవుతుందో తెలియని పరిస్థితి!

### హీరోగా లోకేశ్

అదేవిధంగా హిందీలో అమీర్ ఖాన్ హీరోగా చిత్రం చేయబోతున్నట్లు జరిగిన ప్రచారానికి కూడా ఇప్పుడు ఫుల్ స్టాప్ పడింది. ఇలాంటి పరిస్థితుల్లో దర్శకుడు లోకేష్ కనకరాజ్ కథానాయకుడిగా అవతారమెత్తడం విశేషం. కెప్టెన్ మిల్లర్ చిత్రం ఫ్రేమ్ అరుణ్ మాదేశ్వరన్ దర్శకత్వంలో హీరోగా నటించబోతున్నట్లు చాలా రోజులనుంచే ప్రచారం జరుగుతోంది. ఈ మూవీ పూజా కార్యక్రమాలు గురువారం జరిగినట్లు తెలిసింది. ఈ సినిమా కోసం లోకేష్ కనకరాజ్ ఫైట్స్, ఆత్మ సంరక్షణ విద్యల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందారట! అలా ఈ చిత్రం కోసం ఆయన తన బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com